

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 14 • పేజీలు : 8 • సోమవారం 14 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00
Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

## షిండే ప్రభుత్వంపై శరద్ పవార్ ధ్వజం



**ముంబయి,అక్టోబరు 13 :** షిండే ప్రభుత్వం మహిళలను మోసం చేస్తుందని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బెహన్ ఇన్‌కమ్ స్కీమ్ మద్దతు పథకంతో మహిళలను మోసం చేస్తున్నారని అన్నారు.ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ పథకానికి బడ్జెట్, నిధుల కేటాయింపులపై స్పష్టత లేదని అన్నారు. షిండే ప్రభుత్వం ఈ పథకానికి

మిగతా 7లో

## ఆ హత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

### - కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**దిల్లీ,అక్టోబరు 13 :** ఎన్సీపీ సీనియర్ నేత, మహా రాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.సిద్ధిఖీ హత్యపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సిద్ధిఖీ కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ హత్య మహారాష్ట్రలో శాంతిభద్రతల క్షీణతకు నిదర్శనమని

మిగతా 7లో

## విప్లవాత్మక మార్పులు రావాలి

### - విప్లవాత్మక మార్పు తీసుకురావడమే గతిశక్తి లక్ష్యం: ప్రధాని మోదీ



**దిల్లీ,అక్టోబరు 13 :** ప్రధానమంత్రి గతిశక్తి ప్రాజెక్టు గురించి ప్రధాని నరేంద్ర మోదీసోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. మౌలిక సదుపాయాలలో విప్లవాత్మక మార్పు తీసుకురావడమే లక్ష్యంగా

మిగతా 7లో

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### - 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

- వచ్చే నాలుగు రోజులు ఏపీలో భారీ వర్షాలు
- ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం
- కోస్తాలో పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం
- నేటి నుంచి 17 వరకు కోస్తా,రాయలసీమలో వర్షాలు
- తీరం వెంబడి 55 కి.మీ. వేగంతో ఈదురుగాలులు
- ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాలు
- ఏలూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి, పల్నాడు, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లకు ముందస్తు చర్యలకు ఆదేశం
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు
- విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా



**అమరావతి, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** దేశ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు తిరోగమిస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అసోం, మేఘాలయ, అరుణాచల్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, మహారాష్ట్ర సహా ఉత్తర బంగాళాఖాతం నుంచి రుతుపవనాలు క్రమంగా వైదొలగుతున్నాయని పేర్కొంది.మరో రెండు రోజుల్లో నైరుతి రుతుపవనాలు బలహీనపడే పరిస్థితులు మారుతున్నాయని తెలిపింది. అదే సమయంలో దక్షిణ భారతదేశ ద్వీపకల్పం మీదుగా తూర్పు,

మిగతా 7లో

## స్టార్‌షిప్ ప్రయోగం విజయవంతం

- లాంచ్‌ప్యాడ్‌కే తిరిగొచ్చిన 71 మీటర్ల పొడవైన బూస్టర్
- లాంచ్‌ప్యాడ్ వద్దకే అది తిరిగి చేరుకోవడం విశేషం
- స్టార్‌షిప్ విజయవంతమైన ఐదో ప్రయోగం..
- ఇదో ఇంజినీరింగ్ అద్భుతమని కొనియాడిన నిపుణులు
- ఈ ప్రయోగం ద్వారా నెరవేరిన స్టార్‌షిప్ రెండు లక్ష్యాలు



**టెక్సాస్, అక్టోబరు 13 :** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్పేస్‌ఎక్స్' చేపట్టిన ప్రతిష్ఠాత్మక 'స్టార్‌షిప్ ఐదో ప్రయోగం విజయ వంతమైంది.స్థానిక కాలమానం ప్రకారం.. ఆదివారం ఉదయం టెక్సాస్ దక్షిణ తీరం నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. రెండు దశల (బూస్టర్, స్పేస్‌క్రాఫ్ట్) ఈ భారీ రాకెట్‌లో తొలుత బూస్టర్ విజయవంతంగా భూమికి

మిగతా 7లో

## ఆఫ్రికన్ దేశాల పర్యటనకు రాష్ట్రపతి ముర్ము

- ఇరు దేశాల అధ్యక్షుల మధ్య ద్వైపాక్షిక చర్చలు..
- భారతదేశం- అల్జీరియా మధ్య ఆర్థిక వేదికపై ప్రసంగం..
- మారిషస్‌లోని భారతీయ కమ్యూనిటీ ప్రజలతో..
- మలావి అగ్రనేతలతో ద్రౌపది ముర్ము సమావేశం



**దిల్లీ,అక్టోబరు 13 :** అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము ఆదివారం అల్జీరియా, మౌరిటానియా, మలావిలలో తన అధికారిక పర్యటనకు బయలుదేరారు. భారత దేశాధినేత ఒకేసారి మూడు

మిగతా 7లో

## మాజీ ఎమ్మెల్యే రాపాక సంచలనం



- వైసిపికి రాజీనామా చేస్తా..
- మూడు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా..
- ఈ విషయాన్ని వైసిపి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లా..

**అమరావతి, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ వైఎస్ఆర్ సీపీకి రాజీనామా చేస్తానని

మిగతా 7లో

## శబరిమల యాత్రికులకు షాకింగ్ న్యూస్

### - శబరిమల ఆలయం వద్ద స్పాట్ బుకింగ్ నో..



**శబరిమల,అక్టోబరు 13 :** శబరిమల యాత్రికులకు షాకింగ్ న్యూస్ చెప్పింది కేరళ ప్రభుత్వం. శబరిమల ఆలయం వద్ద స్పాట్ బుకింగ్ ఉండదని కేరళ దేవస్వామ్ మంత్రి వివిఎన్ వాసవన్ స్పష్టం చేశారు.వార్షిక మండలం-మకరవిళక్కు తీర్థయాత్రల సమయంలో

మిగతా 7లో



## ఇదో నూతన అధ్యయనం

- వరద విపత్తును ఎదుర్కోవడంలో అంకుర సంస్థలది పాత్ర
- ఆయా సంస్థల సహాయంతో త్వరితగతిన బాధితులకు పరిహారం
- మంత్రి నారా లోకేశ్

7లో

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు..

- సిఐడికి అప్పగించిన ఎపి ప్రభుత్వం
- సిఐడికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ
- ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు నేడు సిఐడికి అప్పగింత

**అమరావతి,అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీపై దాడి, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులను ఏపీ ప్రభుత్వం

మిగతా 7లో

## ఎపిలో నేటి నుంచి పల్లె పండగ



- 3వేల కి.మి సీసీ,500 కి.మీ తారు రోడ్లే లక్ష్యం
- రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఈ కార్యక్రమం
- గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు
- ప్రజల మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలి
- రూ. 4,500 కోట్ల నిధులతో 30,000 పనులు

**అమరావతి,అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 14 నుంచి పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించేందుకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిద్ధ మైంది. రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించి, గ్రామీణ

మిగతా 7లో

## ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

- రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి..
- ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- 17 నుంచి అన్ని జిల్లాల్లో అధికారికంగా వాల్మీకి జయంతి
- బిసిల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు

7లో

## ఎపిలో మద్యం షాపుల లాటరీకి వేళాయే..

- నేడు ఎపిలో లాటరీ ద్వారా మద్యం షాపుల కేటాయింపు
- ఎపిలో మద్యం షాపులకు మొత్తం 89,882 దరఖాస్తులు
- దరఖాస్తులతో ప్రభుత్వానికి రూ.1,797 కోట్ల ఆదాయం
- ఎన్టీఆర్ జిల్లాలో అత్యధికంగా 5,825 దరఖాస్తులు
- ఎపిలో ఈనెల 16 నుంచి కొత్త మద్యం పాలసీ అమలు...



**అమరావతి,అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** ఏపీ వ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకు మొత్తం 89,882 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. దరఖాస్తు ఫీజు ద్వారా ప్రభుత్వానికి రూ.1797.64 కోట్ల ఆదాయం సమకూరినట్లు వెల్లడించింది. అనంతపురం జిల్లాలో 12 దుకాణాలకు అతి తక్కువగా దరఖాస్తులు రాగా... వాటిని

మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# చదువు-సంధ్య

విద్యా వ్యవస్థలో కొత్త విధానాలు వచ్చేశాయి,ఇంకా ఇంకా వస్తున్నాయి.చదువుల్లో ఎన్నో మార్పులు రావాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది.విద్యా విధానంలో సంస్కరణలు సమగ్రంగా జరగాలని పెద్దలు దశాబ్దాలుగా సూచిస్తున్నారు.నూతన విద్యా విధానం-2020ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి కూడా చాలా కాలమైంది.దీని ప్రభావం, పరిణామాలు,ఫలితాలపై సమగ్ర సమీక్షలు జరగాలి.మనో వికాసానికి -ఉపాధికి - జాతి ప్రగతికి తోడ్పడని విద్య నిరర్ధకం. చాలా ఏళ్ళ నుంచి పాత చింతకాయ పచ్చడి జాడీల్లోనే విద్య ఉండి పోయింది.చాలా తక్కువ కోర్సులకే డిమాండ్ ఉండి,ఎన్నో సబ్జక్ట్స్ నిరర్ధకంగా మారిపోయిన సందర్భాలు ఇంకా సమసిపోలేదు.'డిమాండ్-సప్లై' సూత్రం అమలులో సంపూర్ణత్వం సాధించాల్సివుంది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి కూడా చిన్న చిన్న ఉద్యోగాలకే,చాలీ చాలని జీతాలకే పరిమితమైపోయిన వారు ఎందరో మన మధ్య అలాగే ఉన్నారు.అటు వృత్తి నైపుణ్యం లేదు -ఇటు కమ్యూనికేషన్ స్కిల్స్ లేవు. కేవలం సర్టిఫికెట్స్ తప్ప జ్ఞానం అంతంతమాత్రమే అనే పరిస్థితుల్లో చాలామంది ఉన్నారు.ఆ సర్టిఫికెట్స్ కూడాఅన్ని ఉద్యోగాలకు పనికి రావు.చదివిన విద్యకు -చేసే ఉద్యోగానికి ఏమాత్రం సంబంధం లేకుండానే విద్యా వ్యవస్థ నిన్నటి వరకూ బలంగా వేళ్లూనుకొని ఉంది.75 ఏళ్ళ స్వతంత్ర భారతంలోఎన్నో ప్రభుత్వాలు మారాయి.కానీ,ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు,అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను మార్చుకుంటూ వెళ్లడంలో బలమైన అడుగులు పడలేదు.ఎక్కువమంది చిరుద్యోగులుగా,నిరుద్యోగులుగా మిగిలిపోయారు.దేశ అవసరాలకు ఈ చదువులు ఉపయోగ పడిన దాఖలాలు తక్కువే.వ్యక్తిగతంగానూ ఆ విద్యార్థికి అవి ఉపయోగపడలేదు.అలా విద్యా విధానంరెంటికి చెడ్డ రేవడి చందంగా మారింది.ప్రధానంగా నిపుణుల కొరత చాలా ఎక్కువగా ఉంది.పరిశోధనచాలా పేదగా ఉంది.కొన్ని కోర్సులు మాత్రమే ఉపయోగపడ్డాయి. కొంతమంది మాత్రమే ప్రయోజకులయ్యారు .కొందరు బ్రెయిన్ డ్రయిన్ పేరుతో విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు.భారతదేశంలో ప్రతిభకు ఢోకా లేదు.మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయి.వ్యవస్థీకృతమైన విధానాలలో ఉన్న లోపాల వల్ల,మనం చైనా,మరికొన్ని దేశాలను దాటి ముందుకు వెళ్లలేకపోయాము.విద్యా విధానం సక్రమంగా, ఫలవంతంగా ఉండి ఉంటే,ఎన్నో దేశాలను ఈపాటికే అధిగమించి వుండే వాళ్ళం.ఈ ఆధునిక విద్యా విధానంరాక ముందు,మనం జ్ఞాన స్వరూపులం.భారతదేశం జ్ఞానభూమిగా వాసికెక్కిన చారిత్రక వైభవం గతంలోకి వెళ్ళిపోయింది.అపారమైన జ్ఞానానికి నెలవైన వేదభూమి మనది.లార్డ్ మెకాలే మొదలు,ఎందరో పాశ్చాత్యులు మన మూలాలనే దెబ్బతీశారు.అటు సంప్రదాయ జ్ఞానం లేదు. ఇటు కావాల్సినంత అత్యాధునికత లేదు.ఇన్నాళ్లకు,ఇన్నేళ్లకుకేంద్ర ప్రభుత్వం కదిలి వచ్చి,కొత్త విద్యా విధానంతీసుకువచ్చింది.ఇందులో కొన్ని బాగున్నాయి,కొన్ని ఆచరణకు దూరంగా ఉన్నాయి.మరికొన్ని సమగ్రతకు దగ్గరగా లేవు.విద్యా విధానంపై తరచూ పునః సమీక్షలు చేసుకుంటూ ముందుకు సాగాలి.బోధనలో ఎడ్యుకేషనల్ సైకాలజీనిమరువరాదు.న్యూరోలాజికల్, బయోలాజికల్ అంశాలు కూడా పరిగణలోకి తీసుకోవాలి.నూతన విద్యా విధానంపై ఇంకా అధ్యయనాలు జరగాల్సిన అవసరం ఉంది.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం చాలా ముఖ్యం.ఫెడరల్ వ్యవస్థలో విద్యారంగం ఉమ్మడి లిస్ట్ (కాన్ కరంట్) లో ఉంది.సబ్జక్ట్స్ తో పాటు బోధనా భాష కూడా ముఖ్యమైంది.ఇది కేవలం భాషాపరమైన అంశం కాదు. విద్యార్థి మానసిక స్థాయి, గ్రహణశక్తికి కూడా సంబంధించిన విషయం.జాతీయ విద్యా విధానమంతా ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చారు.ఆరోగ్య,న్యాయ విద్యలను ఎందుకు ప్రత్యేకంగా ఉంచారో స్పష్టత రావాలి.విద్యార్థి దశలోబాల్యం చాలా కీలకమైంది.ముఖ్యంగా 10-11ఏళ్ళ వయస్సు వరకు మాత్రమే మెదడూ ఎదుగుతూ ఉంటుంది.ఆ తర్వాత ఎదుగుదల పెద్దగా ఉండదని నిపుణులు చెబుతున్నారు.కాబట్టి,మనం ఇచ్చే ఆహారం,కల్పించే వాతావరణం, బోధనా విధానాలు చాలా చాలా కీలకమైనవి.వివిధ వయస్సుల్లో,మెదడు ఎదుగుదలకు తగ్గట్టుగా చదువులు ఉండాలి.ఐదవ తరగతి వరకూ,అంటే కనీసం 10ఏళ్ళ వయస్సు వరకూ మాతృభాషలో లేదా స్థానిక భాషలో బోధన ఉండడమే సరియైన పద్ధతి.గ్రహణశక్తి ఈ భాషలకే ఉంటుంది,అంతర్జాతీయ,జాతీయ భాషలను ఒక సబ్జెక్టుగా ఉంచితే సరిపోతుందని భాషాశాస్త్రవేత్తలు,ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్లు అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయంగా ఉపయోగపడే ఇంగ్లిష్ విద్యా బోధన 10-11ఏళ్ళ వయస్సు నుంచి ప్రవేశపెట్టవచ్చు. ఉన్నత విద్యలోకి చేరేంత వరకూ తప్పనిసరిగా మాతృభాషఒక సబ్జెక్టుగా ఉండాలి.భాషా సంస్కృతులపై విద్యార్థికి తప్పకుండా అభిమానం,ప్రేమతో కూడిన అవగాహన కల్పించాలి. సంస్కృతిని విద్యార్థి సొంతం చేసుకోవాలి.సబ్జక్ట్స్ తో పాటు కళలు,యోగా,ఆటలు,వినోదాలు కూడా చాలా అవసరం.సరికొత్త విద్యావిధానంలో వీటిని కూడా ఇప్పుడు చేర్చారు.ఇది మంచి పరిణామమే.వృత్తివిద్యను కూడా జోడించి,బోధన సాగించాలనేది కూడా మంచి ఆలోచన.ఒక్కొక్క రాష్ట్ర ప్రభుత్వంఒక్కొక్క విద్యా విధానం పాటించడం ఆహ్వానించదగ్గ పరిణామం కాదు.విద్యా విధానంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ఉండాలి.కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు బడ్జెట్ కేటాయింపులు కూడా ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలి.హక్కులు-అవసరాలు-ఆచరణ- సంస్కృతి-సంప్రదాయం -సామాజిక స్వరూపం మొత్తాన్ని దృష్టిలో ఉంచుకొనే రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉండాలి.చదివిన చదువు విద్యార్థికి, కుటుంబానికి,రాష్ట్రానికి,దేశానికి ఉపయోగపడినప్పుడేఆ విద్య ప్రయోజనం సంపూర్ణంగా నెరవేరుతుంది.6వ తరగతి నుంచే వృత్తి విద్యను ప్రవేశపెట్టడంపై మిశ్రమమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ వయస్సువారికి ఈ విధానాన్ని రూపకల్పన చెయ్యడం ఎంతవరకూ సబబు?అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఎం.ఫిల్ ఎత్తివేయడం మంచి ఆలోచన.అదే సమయంలో పి.హెచ్.డి ల్లో కూడా ఎక్కువ భాగం నాణ్యతాలోపం ఉంది.మిగిలిన తరగతుల్లాగా,జ్ఞానం తక్కువ, సర్టిఫికెట్ ప్రధానంగా ఇప్పటి వరకూ నడిచాయి.పరిశోధనల్లో ప్రతిభ, ప్రావీణ్యతలు ముఖ్యం.అది ఏ సబ్జెక్టు అయినప్పటికీ, కఠినమైన పర్యవేక్షణ ఉండాలి.విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు సమృద్ధిగా ఉండాలి. ఉపాధ్యాయుల శిక్షణ, నియామకాల్లో కఠినమైన, నిష్పక్షపాతమైన, సమగ్రమైన వైఖరి అవలంబించాలి.ప్రతి సబ్జెక్టుకూ ప్రాముఖ్యత ఉండాలి.ప్రతి చదువూ ఉపయుక్తంగా ఉండాలి.ప్రతిభకు పెద్ద పీట వెయ్యాలి.సోమరిపోతుల చీటీ చించెయ్యాలి. ఐ.ఏ.ఎస్,ఐ.ఆర్.ఎస్ లాగానే ఐ.ఇ.ఎస్ (ఇండియన్ ఎడ్యుకేషనల్ సర్వీస్) ఏర్పరిస్తే బాగుంటుందని కొందరు మేధావులు చేస్తున్న సూచనలపై చర్చ జరగాలి. పరిశ్రమలు,వ్యాపార సంస్థలు, పరిపాలనా కార్యాలయాలతో విద్యార్థులను అనుసంధానం చెయ్యాలి.ఆయా సంస్థల పెద్దలు లేదా నిపుణులతో విద్యార్థులకు మెళుకువలు,ఆచరణ,అమలులో ఉండే కష్ట సుఖాలపై క్రాష్ కోర్సుల తరహాలో పాఠాలు చెప్పించాలి.ఆ సంస్థల్లో ప్రాజెక్టు వర్క్ చేయించాలి.జాతీయ విద్యా స్టాండింగ్ కమిటీ ఏర్పాటుచేసి, అందులో వివిధ రంగాల నిపుణులను సభ్యులుగా వెయ్యాలి.ఈ నియామకంలో పారదర్శకత ముఖ్యం.దాదాపు మూడు దశాబ్దాల తర్వాత వచ్చిన ఈ విద్యా విధానం మొత్తంమీద బాగానే ఉందనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. జ్ఞాన సముపార్జన నిరంతర ప్రవంతి. అద్భుతమైన ప్రాచీన విద్యా విధానం-అత్యాధునిక వ్యవస్థల సంగమంగా నూతన విద్యా వ్యవస్థ ఉండాలి.మూడు దశాబ్దాల వరకూ విద్యా విధానంలో సంస్కరణలు, మార్పులు చెయ్యకుండా ఉండడం మన ప్రభుత్వాల డొల్లతనానికి, బాధ్యతారాహిత్యానికి అద్దం పట్టాయి.ఇకనుంచైనా, ఎప్పటికప్పుడు సమీక్షలు, సంస్కరణలు,ఆచరణలతో భారతీయ విద్యావిధానాన్ని ప్రపంచంలోనే తలమానికంగా నిలబెట్టాలి.విద్య-ఉపాధి-ప్రగతి కలిసి సాగాలి.చదువుల కోసం, ఉద్యోగాల కోసం ఇంకా విదేశాల వైపే చూస్తున్నాం.అది ఆగినప్పుడు మాత్రమే ,మన ప్రగతి ప్రయాణం మరింత దూసుకు వెళ్లినట్లవుతుంది.

# అద్భుత నృత్య కళాకారిణి పద్మశ్రీ
# శోభానాయుడు

వెంకట నాయుడు, సరోజినీ దేవి దంపతులకు ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత శోభా నాయుడు విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో 1956లో శోభ జన్మించారు. ఊయలలో ఉన్నప్పుడూ నాట్యం చేయడం మొదలు పెట్టిన అద్భుత నృత్యకారిణి శోభానాయుడు. చిన్నతనంలో ఉయ్యాలలో ఉన్నప్పుడే కాళ్లూ, చేతులు లయబద్ధంగా కదిలించే వారట.. అది చూసిన తల్లి సరోజినీ దేవి శోభానాయుడికి నృత్యం నేర్పించాలను కున్నారు. నాలుగో యేటే డ్యాన్స్ క్లాసులో చేర్పించారు శోభానాయుడిని, ఐదో యేట తొలి ప్రదర్శన ఇచ్చారు. ఆ రోజుల్లో కూచిపూడి పేరు ప్రాచుర్యంలో ఉండేది. కూతుర్ని ఎలాగైనా మంచి నృత్యకారిణిని చేయాలని ఆలోచించిన తల్లి సరోజినీ దేవి కూచిపూడిలో శిక్షణ కోసం చెన్నై తీసుకు వెళ్లాలనుకున్నారు. ఆడవాళ్లు వంటింట్లో నుండి హాల్ లోకి రావడమే తప్పు అని భావించే కుటుంబంలో పుట్టారామె. అలాంటింది నృత్యం కోసం అనకాపల్లి నుండి చెన్నై వెళ్లడం పెద్ద సాహసమే. అయినా ఆమె ఎదిరించారు. డ్యాన్స్ అంటూ చెన్నై తీసుకుపోతున్నారు. తర్వాత సినిమాల్లో చేరుస్తారా అంటూ ఎన్నో విమర్శలు చేశారు. అయినా తల్లి వెనక్కి తగ్గలేదు. తన కూతురికి ఉన్న టాలెంట్ ను సపోర్ట్ చేయాలను కుంది. పదకొండేళ్లు చెన్నైలో కూతుర్ని పెట్టుకుని డ్యాన్స్ నేర్పిస్తూ అష్టకష్టాలూ పడ్డారు.



శోభానాయుడు వెంపటి చిన సత్యం శిష్యురాలు. వెంపటి నృత్య రూపాలలో ఈమె అన్ని ప్రధాన పాత్రలనూ పోషించింది. చిన్నతనం లోనే ఆమె నృత్య నాటకాల్లో పాత్రలు పోషించడం మొదలు పెట్టింది. సత్యభామ, పద్మావతి, చండాలిక పాత్రల్లో ఆమె రాణించింది. స్వచ్ఛమైన నృత్యరీతి, అంకితభావం ఉన్న నాట్య గురువు. నాట్యం వృత్తిగా తీసుకున్న ప్రతిభాశాలి శోభా నాయుడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శోభానాయుడు తన బహుముఖ ప్రతిభకు నిదర్శనంగా 1982లో నృత్య చూడామణి, 1998లో ఎన్టీయార్ పురస్కారం, 1990లో సంగీత నాటక అకాడమీ అవార్డు, 2001లో పద్మ శ్రీ పురస్కారం, 2011లో తంగిరాల కృష్ణ ప్రసాద్ స్మారక అవార్డులు అందుకున్నారు. హైదరాబాదులోని కూచిపూడి ఆర్ట్ అకాడమీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ ద్వారా పిల్లలకు శిక్షణ నిచ్చింది. శోభానాయుడు శిష్యులు పలువురు రాష్ట్ర, జాతీయ పురస్కారాలను అందుకున్నారు. శోభానాయుడు గత సంవత్సరం 64 సంవత్సరాల వయసులో మృతి చెందారు. దాదాపు నెల రోజుల క్రితం తన ఇంట్లో కాలు జారిపడిన ఆమె తలకు గాయం కాగా, అప్పటి నుంచి హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, అక్టోబర్ 13 అర్ధ రాత్రి దాటాక 1:40కి తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా న్యూరోలాజికల్ సమస్యతో చికిత్స పొందారు కూడా.. హైదరాబాద్‌లో కూచిపూడి ఆర్ట్స్ అకాడమీని స్థాపించి వేల మందికి కూచిపూడి నాట్యంలో శిక్షణ ఇచ్చి, ఎందరో నాట్య కళాకారులను తయారు చేశారని గుర్తు చేశారు.

**రామ కిష్టయ్య సంగనభట్ల**

# కాఫీ వెనక కథ..

కాఫీ తాగందే రోజు మొదలు కాదు..అలాంటి కాఫీ వెనక కథని గొల్లపూడిగారు ఎంత అద్భుతంగా చెప్పారో చూడండి..రచన - గొల్లపూడి మారుతీరావు గారు..ఒకప్పుడు అందరికీ జొన్న అన్నమే ఆహారం. ఇప్పుడు సన్నన్నం తప్ప జొన్న అన్నం ఎవరికీ తెలియదు. కేవలం 7 గింజల్తో విశ్వరూపం దాల్చిన కాఫీ ఇవాళ సర్వాంతర్యామి. దాదాపు 55 సంవత్సరాల కిందట- నేను చిత్తూరు ఆంధ్రప్రభలో పనిచేసే రోజుల్లో ఓ వ్యాసాన్ని రాశాను. దాని పేరు 'కాఫ్యాంతం కావ్యం'. మళ్లీ ఇన్ని సంవత్సరాల తర్వాత... 7వ శతాబ్దంలో ఇథియోపియాలో ఓ గొఱ్ఱెల కాపరి పొలంలో పచ్చగడ్డిని తింటున్న గొఱ్ఱెలు ఉన్నట్టుండి మత్తుగా ఉండటాన్ని గమనించాడట. కారణం- ఒకంతకిగాని అర్థం కాలేదు. చెట్లకి కాసిన ఏవో వింత పళ్లు తినడం కారణంగా వాటిలో ఈ మార్పు వచ్చిందని కని పెట్టాడట. తనూ తిన్నాడు. తనకీ మత్తుగా అనిపించింది. ఆ విధంగా మొదటి కాఫీ గింజల రుచి మనిషికి అందింది.క్రమంగా సంపన్న కుటుంబాల వారికి ఈ మత్తు అందింది. ఇస్లాం దేశాలలో ఈ గింజలతో 'గావా' అనే వైన్‌ని తయారు చేసేవారట. ఈ వైన్‌ని 'వైన్ ఆఫ్ అరేబియా', 'డెవిల్స్ డ్రింక్' అనేవారట. అయితే మత్తు రుచిగా, సుఖంగా ఉంది కదా? ఈ కారణానికే క్రైస్తవ దేశాలలో ఈ గింజల ద్రావకాన్ని వింతగా చూశారు. మరి దీన్ని నిషేధించాలా వద్దా? ఎవరు నిర్ణయించాలి? పోప్‌గారి దగ్గరికి ఈ ధర్మ సందేహం చేరింది. ఆయనా కాఫీని రుచి చూశారు. చూసి తన్మయుడయిపోయాడు. నిషేధించడానికి మనసు రాలేదు. కాగా, తమ సొంతం చేసుకోవాలని మనసు ఉవ్విళ్లూరింది. దాన్ని నిషేధించకపోగా ఈ ద్రావకానికి మతాన్ని ఇచ్చి 'పెద్దల ద్రావకం'గా అంగీకరించారు. అప్పటి నుంచీ వాటికన్‌లో ఈ కాఫీ జొరబడింది.టర్కీలో ఈ కాఫీ ఇంకా ప్రాధాన్యం సంపాదించుకుంది. సమాజ ధర్మంలో భాగమయిపోయింది. పెళ్లికి ఫలానా అమ్మాయి వరుడుకి తగిన భార్య అవునా కాదా ఎలా నిర్ణయించాలి? ఆ పిల్ల కాఫీ తయారు చేయాలి. ఆ కాఫీ రుచిని బట్టి ఆ అమ్మాయిని ఎంపిక చేసేవారట. అది ఆ అమ్మాయి



మొదటి అర్హత. ఇంకా విడ్డూరం ఏమిటంటే ఏ కారణం చేతయినా అమ్మాయి కాపురం చేస్తూ కాఫీ తయారు చేసే ఒడుపుని నష్టపోతే- భర్త కోర్టుకి వెళ్లి విడాకులకి అర్జీ పెట్టుకోవచ్చు. టర్కీ ఆడపిల్ల ఏదయినా నష్టపోవచ్చుకానీ, కాఫీ తయారు చేసే పనివాడితనాన్ని పోగొట్టుకోకూడదు. భారతదేశంలో కాఫీ కథ ఇంకా విచిత్రమైనది. బాబూ బూడాన్ అనే సూఫీ ముస్లిం మత ప్రవక్త 16వ శతాబ్దంలో మక్కా తీర్థయాత్రకి వెళ్లి తిరిగి వస్తూ యెమన్ నుంచి ఏడు కాఫీ గింజల్ని మన దేశానికి తీసుకువచ్చాడు. ఏడు గింజలే ఎందుకు? ఇస్లాంకి 7 చాలా పవిత్రమైన అంకె కనుక. వాటిని కర్ణాటకలో చిక్ మగుళూర్ కొండల్లో నాటాడు. అప్పట్లో ఆ కొండల్ని దత్తాత్రేయ కొండలు అనేవారట. దరిమిలాను కర్ణాటక, నాగినహల్లి ప్రాంతంలో కొండల్ని ఇప్పటికీ బాబూ బుదం గిరి - అని అంటారు. 7 గింజలతో దిగుమతి అయిన కాఫీని ప్రస్తుతం 107 దేశాలకు భారతదేశం ఎగుమతులు చేస్తోంది.ఈ కాఫీ పంటకీ అరకు లోయకీ బంధుత్వముంది. 1890 ప్రాంతంలో అరకు లోయ పొలాల్లో 3 సంవత్సరాల దిగుబడి ఇచ్చే పంటల తర్వాత పోడు వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా ఈ కాఫీ పంటని అప్పటి జయపూర్ మహారాజు, బ్రిటిష్ రెవెన్యూ అధికారుల ప్రోత్సాహంతో వేశారట. ఇప్పటికీ యూరోపు 'మార్నింగ్ కాఫీ'కి అరకులో పండిన కాఫీ గింజలనే శ్రేష్ఠంగా చెప్పుకుంటారు. అసలు వినడానికే ఇబ్బందిగా, కాస్త వెగటుగా, కాని వాస్తవమయిన విచిత్రమైన కాఫీ ఒకటుంది. అది ఇండోనేసియాలో తయారవుతుంది. చాలా ఖరీదయిన, ఎంతో రుచికరమైన కాఫీ అది. ఇండోనేసియాలో 'సివిట్' అనే పిల్లికి కాఫీ పళ్లు తినిపిస్తారట. కాఫీ గింజలమీద ఉన్న పొట్టుకోసం పిల్లి తింటుంది. పొట్టు ఊడి, గింజలు పిల్లి శరీరంలో ప్రయాణం చేసి, దాని పేగులలోంచి వెళ్తూ కొన్ని రసాయనికమైన మార్పులకు లోనవుతాయి. తర్వాత పిల్లి ఆ గింజల్ని విస ర్జిస్తుంది. వాటిని ఏరి, శుభ్రం చేసి, వేయించి కాఫీ చేస్తారు. ఈ కాఫీ చాలా విలువైనది, రుచికరమైనది, ఖరీదైనది. ఒక కప్పు 5 డాలర్ల నుంచి వంద డాలర్లు ఉంటుంది. దీని పేరు 'సివిట్ షిట్ కాఫీ' (తెలుగులో 'సివిట్ పెంట కాఫీ').మా ఆవిడ చెప్పిన కథ - దాదాపు 65 సంవత్సరాల కిందట రాజమండ్రిలో ఆమె నాయనమ్మ - అంటే శ్రీపాద కామేశ్వరరావుగారి సతీమణి రూలు ప్రకారం కాఫీని చిన్న పిల్లలు తాగకూడదు. ఎందుకని? మత్తు రుచులు మరిగి చెడిపోతారని. మా అత్తగారు - అంటే ఆవిడ పెద్ద కోడలు - తన అత్తగారికి తెలియకుండా పిల్లలకి చిన్న గ్లాసుల్లో కాఫీ అందించేదట. వీళ్లు తలుపు చాటున నక్కి - దొంగతనంగా కాఫీ తాగి ఆనందించేవారట. ఒకప్పుడు అందరికీ జొన్న అన్నమే ఆహారం. '.... జొన్నలె తప్పన్ సన్నన్నము సున్న సుమీ' అని వాపోయాడు శ్రీనాథుడు. ఇప్పుడు సన్నన్నం తప్ప జొన్న అన్నం ఎవరికీ తెలియదు. అలాగే ఆలోచనలోకయినా రాని ఒకప్పటి ద్రావకం ఇవాళ నిత్యావసరమైపోయింది. కేవలం 7 గింజల్తో విశ్వరూపం దాల్చిన కాఫీ ఇవాళ సర్వాంతర్యామి.

**సేనాధిపత్యం రమేష్**

# దేశ రక్షణ పరిశోధనలో ఆద్యుడు సూరి భగవంతం

సూరి భగవంతం (అక్టోబరు 14, 1909 - ఫిబ్రవరి 6, 1989) (వయసు 79) ప్రముఖ శాస్త్రవేత్త. దేశ రక్షణకు సంబంధించిన పరిశోధనల్లో ఆద్యుడు.ఆయన కృష్ణా జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో అక్టోబరు 14, 1909 న జన్మించారు. ప్రాథమిక విద్యా భ్యాసం అనంతరం హైదరాబాదు నిజాం కళాశాలలో డిగ్రీ (బి.ఎస్సీ) చదువు పూర్తిచేసి, మద్రాసు యూనివర్సిటీ నుండి బి.ఎస్.సి (భౌతిక శాస్త్రము) డిగ్రీని ప్రథమ శ్రేణిలో ప్రథముడుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అనేక పతకాలను అందుకున్న విద్యార్థిగా కలకత్తాలో సర్ సి.వి.రామన్ దగ్గర రీసెర్చ్ స్కాలర్ గా చేరారు. ఆయన తన మేథో సంపత్తితో, శాస్త్రీయ దృక్పథంతో, ఆలోచనా సరళితో, ప్రయోగ శీలతతో సి.వి.రామన్ అభిమానాన్ని చూరగొని ప్రియ శిష్యుడయ్యారు. అక్కడే మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఎం.ఎస్సీ. పట్టాను సంపాదించారు. ఆయన 1932లో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో అధ్యాపకుడుగా చేరారు. 1938లో ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు. బోధనా విధానంలో వీరిది చాలా సులభ శైలి. స్పష్టమైన వ్యక్తీకరణ, విశేషమైన ఆలోచన, కచ్చితమైన అనువర్తన, సమగ్రమైన దృష్టి, అద్భుతమైన ప్రతిభలన్నీ కలగలిపి అయన బోధనా విధానాన్ని ఇతర శాఖల అధ్యాపకులు కూడా నేర్చుకునే వారని చెబుతారు. తమ 28 వ యేటనే యింతటి ఉన్నత పదవిని అదిష్టించటం విశేషం. దీనికి కొద్ది కాలం ముందే యూనివర్సిటీ ఆయనకు డి.ఎస్సి డిగ్రీ ప్రదానం చేసింది. ఆయన 1948 వరకు ఈ పదవిలోనే ఉన్నారు. భగవంతం 1941లో కళాశాల ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో తన పరిపాలనా కౌశలం చూపి కళాశాలను విజయ వంతంగా నడిపారు. 1948-49 మధ్య లండన్ లోని భారత రాయబారి వి.కె. కృష్ణ మీనన్ కార్యాలయంలో వైజ్ఞానిక సలహాదారుగా పని చేశారు. చాలా ఐరోపా దేశాల్లో పర్యటించి వివిధ విజ్ఞాన విషయాల మీద ప్రసంగాలు చేశారు.1949లో స్వదేశం తిరిగి వచ్చి ఉస్మానియా విశ్వ విద్యాలయంలో భౌతిక శాఖాధిపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. పరిశోధన వైపు దృష్టి కేంద్రికరించి 12 మంది డాక్టరేట్ లను తయారు చేశారు. తరువాత 1952లో విశ్వ విద్యాలయ ఉప కులపతిగా పదవిని చేపట్టారు. 1957లో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) సాంఘిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రొఫెసర్ సూరి భగవంతం బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్‌గా ఉన్నారు. అక్కడ పని చేస్తుండగా కృష్ణ మీనన్ ఒత్తిడి మీద 1961లో రక్షణ శాఖ పరిశోధనా సంస్థకు అధిపతిగాను, తనకు వైజ్ఞానిక సలహాదారుగా చేరారు. ఆ సమయంలో ప్రొఫెసర్ భగవంతం రక్షణ అవసరాలను తీర్చడానికి అనువర్తిత పరిశోధన, అభివృద్ధి దిశలో డీఆర్డీఓ ను నైపుణ్యంగా నడిపించారు. సుమారు ఎనిమిది సంవత్సరాలు డిఆర్‌డిఓ హెడ్‌గా పనిచేశారు.



అక్టోబర్ 1969 లో తన పదవి నుండి పదవీ విరమణ చేసే సమయానికి, సంస్థ అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. 1962 చైనా-భారత్ యుద్ధం తర్వాత వై. బి. చవాన్ రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డి.ఆర్.డి.ఒ.) అధిపతిగా చేరి ఎంతో ప్రగతి సాధించారు. భారత దేశమంతా ఇరవైకి పైగా ప్రయోగ శాలలను ప్రారంభించి యుద్ధ రంగానికి అవసరమైన క్షిపణులు, విమానాలు, ట్యాంకులు, రాడార్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలైన అనేక విషయాలలో విజయం సాధించారు. 1969లో పదవీ విరమణ చేశారు.ఆయన 300 పైగా పరిశోధన వ్యాసాలు ప్రచురించారు. ఇవి కాక గ్రూపు థియరీ, రామన్ ఎఫెక్ట్, క్రిస్టల్ సిమెట్రీ అండ్ ఫిజికల్ ప్రాపర్టీస్ అనే మూడు గ్రంథాలు రచించారు.1961 జూలైలో కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో ప్రవేశించిన ప్రొఫెసర్ భగవంతం రక్షణ మంత్రికి సైంటిఫిక్ అడ్వయిజర్ గా నియమితు లైనప్పటికీ, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డి.ఆర్.డి.ఓ) కు డైరెక్టర్ జనరల్ గా కూడా వ్యవహరించారు. భూతలం మీద, సముద్ర జలాల మీద, గాలిలో దేశ పోరాట శక్తులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బలోపేతం చేయటానికి డి.ఆర్.డి.ఓని ఒక సమర్థవంత మైన పనిముట్టుగా రూపొందిం చారు. శక్తివంతమైన అయుధంగా మలిచారు. ఆర్.డి.ఓను పటిష్ఠ పరచడంలో ఈయన చేసిన కృషి అసమానం. ఆర్గనైజేషన్ బ్రహ్మాండ మైన ఎదుగుదలను సాధించింది. అనేకానేక ల్యాబొరేటరిలను, సుశిక్షితులను రూపొందించారు. రక్షణ శాఖ పరిశోధనలలో అనేక మంది శాస్త్రవేత్తలకు ప్రవేశం కల్పించి, వారి మేధస్సుకు పదును పెట్టారు.డి.ఆర్.డి.ఓకు నేతృత్వం వహించిన 9 సంవత్సరాల వ్యవధిలో మిస్సైల్స్, ఎయిర్ క్రాఫ్ట్స్, ఏరో ఇంజన్స్, కొంబాట్ వెహికల్స్ (ట్యాంకులు మొదలైనవి) ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ సిస్టమ్స్, హై ఎక్స్‌ప్లోజివ్స్, అండర్ వాటర్ వెపన్స్ మొదలగు వాటిని అభివృద్ధి చేయటానికి ల్యాబరేటరీలను స్థాపించారు. ఆధునిక యుద్ధ తంత్ర సాంకేతిక నైపుణ్య రంగంలో ఉన్న ఉద్యోగులకు శిక్షణ ఇప్పించారు. వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించారు.దేశ రక్షణ శాఖకు అద్వితీయమైన సేవలు అందిస్తూనే మరోపక్క అవాంఛనీయ పోకడలను గమనిస్తూనే ఉన్నారు. ఒకసారి నోబెల్ బహుమతి గ్రహీత, భారత మిత్రుడు ప్రొఫెసర్ పి.ఎం.ఎస్. బ్లాకెట్ ప్రధాని నెహ్రూకు ఒక సలహా యిచ్చారు. దేశ రక్షణ శాఖ అభివృద్ధి చెందడానికి దేశీయ ఉత్పత్తుల రూపకల్పనను మినహాయించి ప్రత్యామ్నాయంగా దిగుమతులు చేసుకోవలసినదని, రాడార్స్, మిస్సైల్స్, యుద్ధ ట్యాంకుల కోసం దిగుమతుల మీద ఆధారపడటం ఉత్తమమని సలహా యిచ్చారు. ఈ సలహాను పూర్తిగా నిర్లక్ష్యపరిచేలా చేసిన ప్రొఫెసర్ భగవంతం మన దేశం సర్వదా కృతజ్ఞతగా ఉండాలి. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖకు శాస్త్ర సలహాదారునిగా విశేష కృషి చేసి, జాతీయ భావాలకు పరిపుష్టి కల్పించి అఖండ పేరు ప్రఖ్యాతులు సంపాదించారు.భౌతిక శాస్త్ర రంగంలో మూడు ప్రామాణిక గ్రంథాలను, అనేక పరిశోధనా పత్రాలను వెలువ రించారు. రామన్ ఎఫెక్ట్ అంశం మీద వివిధ కోణాలలో అధ్యయనం చేశారు. పునః పరిశోధనలు జరిపారు. "మాలిక్యులర్ లాటిస్ వైబ్రేషన్" అంశం మీద గ్రూప్ థియరిటికల్ అప్లికేషన్స్, వాయువుల గూర్చి రామన్ ఎఫెక్ట్ కు సంబంధించిన పరిశోధనలు మీద సునిశిత కృషి జరిపారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ, ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లలో ఫెలోషిప్ మీద పరిశోధనలు నిర్వహించారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోషియేషన్ వారి భౌతిక శాస్త్ర విభాగానికి అధ్యక్షులుగా (1946) వ్యవహరించారు."1961 లో క్రిస్టల్ సిమెట్రీ అండ్ ఫిజికల్ ప్రాపర్టీస్" అనే బృహత్తర గ్రంథ రచన చేసి అంతర్జాతీయ ఖ్యాతిని పొందారు. కమిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ద డెవలపింగ్ కంట్రీస్ అధ్యక్షులుగా సి.వి.రామన్ పరిశోధించిన రామన్ ఎఫెక్టు అంశం మీద ప్రామాణిక పరిశోధనలు చేసిన అద్వితీయ శాస్త్రవేత్తగా కీర్తి గడించారు. రామన్ ఎఫెక్ట్, క్రిష్టల్ స్ట్రక్చర్ మొదలగు అంశాల మీద అవిశ్రాంత పరిశోధనలు జరిపి గ్రంథ రచనలు చేశారు. ఆయన 300 పైగా పరిశోధనా పత్రాలను వెలువ రించారు. గ్రూప్ థీరీ, రామన్ ఎఫెక్టు అనే రెండు ఉత్తమ గ్రంథాలను కూడా చేశారు. ఇవి ప్రామాణిక గ్రంథాలుగా అంతర్జాతీయ ఖ్యాతిని పొంది, అనేక భాషలలోకి అనువదించటం జరిగింది. జాతీయ అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక సైంటిఫిక్, ప్రొఫెషనల్ సంస్థలు అనేకంలో ఆయన ఎలెక్టెడ్ ఫెలోగా ఉన్నారు. పలు యూనివర్సిటీలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి.సి.వి.రామన్ అనుంగు శిష్యునిగా, దేశ రక్షణ శాఖను బలోపేతం చేసిన దేశభక్తునిగా పేరొందిన ప్రొఫెసర్ భగవంతం తన 80 వ యేట 1989, ఫిబ్రవరి 6 వ తేదీన మరణించారు.

## లక్ష్మీ నృసింహ స్వామి సన్నిధిలో
# సినీ నటుడు సాయికుమార్



**విశాఖపట్నం, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** సినిమా డైలాగ్ కింగ్, నటుడు, సాయి కుమార్ విశాఖలో వేంచేస్తున్న శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామిని ఆదివారం దర్శనం చేసుకున్నారు. కప్పస్తంభం ఆలింగనం అనంతరం స్వామివారి దర్శనం చేయించి, స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు.

## అంగరంగ వైభవముగా స్వామి వారి
# నిత్య కల్యాణం



**విశాఖపట్నం, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యా హవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణ ధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వ చనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామి వారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## విజయదశమి పూజలు నిర్వహించిన
## నగర సిపి శంఖ బ్రాత బాగ్చి



**విశాఖపట్నం, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** విజయ దశమి సందర్భంగా నగర ఆర్మడ్ రిజర్వ్ నందు గల బెల్ ఆఫ్ ఆర్మ్స్ వద్ద ఆయుధ పూజను కుటుంబ సమేతముగా నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి పాల్గొని పూజలు నిర్వ హించారు.విజయానికి చిహ్నమైన విజయ దశమి పర్వదినం పురస్కరించుకొని సిపి మొదటగా నగర పోలీసు మోటారు ట్రాన్స్ పోర్టు చెందిన వాహనాలకు పూజలు నిర్వహించారు, అనంతరం నగర ఆయుధగారం బెల్ ఆఫ్ ఆర్మ్స్ నందు దుర్గామాత చిత్రపటాన్ని అలంకరించి, సిబ్బంది అధికారులు ఉపయోగించే ఆయుధాలను దుర్గామాత చిత్రపటం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు, అదేవిధముగా పోలీసు జిమ్ నందు, పోలీసు సెక్యూరిటీ వింగ్, పోలీసు బెండ్ నందు పూజలు నిర్వహించిన సీపీ నగర ప్రజలకు, పోలీసు సిబ్బంది, అధికారులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## జెట్టిపాలెంలో ఘనంగా ముగిసిన
## దసరా నవరాత్రి మహోత్సవాలు



**మొగల్తూరు అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధి జెట్టిపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భముగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి రామన్నపాలెం గ్రామపంచాయతీ 6వ వార్డు సభ్యుడు కట్ట సత్యనారాయణ-లలితా కుమారి మరియు కట్ట పవన్, కట్ట దివ్య తదితరులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం సాయంత్రం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేసినట్లు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## పెద్ద మెరకలో ఘనంగా ముగిసిన
## దసరా మహోత్సవములు

**మొగల్తూరు అక్టోబరు 13 (ఆంధ్ర పత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్ గ్రామము పెదమెరకలో శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. ముగింపు సందర్భంగా ఆదివారం ఉదయం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 1000 మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదమును స్వీకరించారు. అనంతరం ఉత్సవ కనకదుర్గమ్మ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో తీన్మార్ డప్పుల వాయిద్యాలతో భారీ ఊరేగింపు నిర్వహించి అనంతరం నిమజ్జనం జరిపారు. గ్రామం నుండి భక్తులు నిమజ్జనం కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబరాన్ని అంటిన కనకదుర్గ అమ్మవారి సంబరం



**అనకాపల్లి, అక్టోబరు 13, (ఆంధ్రపత్రిక) :** పట్టణంలోని గవరపాలెం శతకం పట్టు వద్ద ఉన్న కనకదుర్గమ్మ. శరన్నవరాత్రులు అమ్మవారి సంబరం శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది . దసరా రోజు నే జరిగే ఈ ఉత్సవం ఈ ఏడాది. ఉత్సవ కమిటీ మరింత కోలాహలంగా సాగింది. కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న సినిమా హీరోస్ సందీప్ కిషన్, నక్కిన





త్రినాథ్ రావు, లగడపాటి విక్రమ్ సహిదేవ్, హీరోయిన్ సంధ్య, తారక్ పొన్నాప్పలు రాకడతో ఆ ప్రాంతమంతా జన సందడితో నిండిపోయింది ఉదయం నుంచే అమ్మవారి ఉత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు అనూహ్య ఏర్పాట్లు చేశారు .పెద్ద ఎత్తున విద్యుత్ దీపాలతో భారీ స్టేజ్ ప్రోగ్రాంలు అలంకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. పెద్ద పెద్ద విద్యుట్ సెట్టింగులుతో దారిపొడిగిన లైటింగ్ అబ్బుర పరిచింది. సాయంత్రం నుండి సాగిన అమ్మవారి నవదుర్గల ఊరేగింపు కనుల పండుగగా సాగింది. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి నెహ్రూ చౌక్ మెయిన్ రోడ్ మీదుగా చిన్న నాలుగు రోడ్లు జంక్షన్ చేపల బజార్ వన్ వే ట్రాఫిక్ నుండి గవరపాలెం వరకు సాగిన నవదుర్గల ఊరేగింపును తిలకించేందుకు ప్రజలు భక్తులు బారులు తీరారు. అమ్మవారికి ఎదురేగి మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు తిలకించేందుకు వచ్చిన భక్తులతో మెయిన్ రోడ్ కిటకిటలాడింది. పూర్వపు అధ్యక్షుడు దాడి జైవీర్ ఆధ్వర్యంలో మేల తాళాలతో నేల వేషాలతో ఊరేగింపు సాగింది.

అలాగే గవరపాలెం పరిసర ప్రాంతాల్లో సుమారు 15 స్టేజ్ ప్రోగ్రాములు తిలకించేందుకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. దీంతో గవరపాలెం ప్రాంతం కిటకిటలాడింది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇటు నిర్వాహకులు అటు పోలీసులు పట్టణ సీఐ ఈ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాకులు కాండ్రేగుల నాయుడు, వ్యవస్థాపకులు పీ.వీ రమణ చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు పర్యవేక్షణలో సంబరం అంబరాన్ని అంటింది అనడంలో సందేహం లేదు.

# నేడు పలుగ్రామాల్లో పల్లెపండగకు ఎమ్మెల్యే బండారు



**కె.కోటపాడు, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** ఈనెల 14 నుంచి మండలంలో నిర్వహించనున్న పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలలో మాడుగుల శాసన సభ్యులు ,రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ముఖ్యఅతిధిగా పాల్గొంటారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్ ఆదివారం తెలిపారు. పల్లె పండ గలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీపథకం (ఎం.జి.ఎన్.ఆర్. ఇ.జి.ఎస్.) నిధులతో నిర్మాణం చేపట్టనున్న పలు పనులకు ఎమ్మెల్యే సత్య నారాయణ మూర్తి భూమిపూజలు చేస్తారని చెప్పారు. సోమ వారం ఉదయం 09:00 గంటలకు సింగందొర పాలెం, 10:30 గంటలకు కె.జె.పురం, సాయంత్రం 03:30 గంటలకు రామయోగిఅగ్రహారం, 04:30 గంటలకు పోత నవలస, 05:30గంటలకు కొరువాడ గ్రామాల్లో పలుపనుల నిర్మాణానికి ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి భూమిపూజలు చేస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రామాల్లో కూటమి పార్టీలయిన టీడీపీ, జనసేన పార్టీ, బీజేపీల శ్రేణులు పాల్గొవాలని మహేష్ పేర్కొన్నారు.

# జనసేన పార్టీలోనికి చేరిన వైకాపా నేతలు

**మొగల్తూరు అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ వాళ్ళే సాధ్యమని నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బా రాయుడులు అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై మొగల్తూరు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ బోనం నాగలక్ష్మి నరసింహారావు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు ఎంపీటీసీ సభ్యులు దూసనపూడి జ్యోతి మహేశ్వరి దొరబాబుల ఆధ్వర్యంలో సుమారు 200 మంది కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. ఈ సంద ర్భంగా మొగల్తూరు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గేటులు తెరిస్తే ప్రతిపక్ష పార్టీయే ఉండదని వారు అన్నారు.

రాష్ట్రంలో రహదారులు డ్రైనేజీ త్రాగునీటి సమస్యలు కూటమి ప్రభుత్వంతో పరిష్కారం అవుతాయని అన్నారు. పార్టీలో చేరిన వారి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని వారు సూచించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం బొమ్మిడి నాయకర్ కొత్తపల్లి సుబ్బారాయుడు లను గజమాలతో ఘనంగా సత్కరించారు.



ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు"జవాది కృష్ణా"కు
# ఘనంగా సత్కారం



**మొగల్తూరు, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక) :** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం వేములదీవి కాపులు కడప గ్రామంలో శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం రాత్రి మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ గ్రామం కందుల పార్టీ వారి మేరకు చెందిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర భక్త సమాజం నిర్వహకులు జవాది కృష్ణ బృందం సభ్యులు భక్తి గీతాలు అలపించారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు జవాది కృష్ణ బృందం సభ్యులు పాడిన భక్తి గీతాలు వేలాది మంది భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాడిన భక్తి గీతాలను మెచ్చుకుంటూ నిర్వాహకులు తీర ప్రాంత ప్రజల అపారమైన అభిమాన కళాకారుడు జవాదీ కృష్ణ కు ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీ కనకదుర్గ అమ్మవారి సమక్షంలో శాలువా కప్పి పూలదండ వేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## కొత్తోట శ్రీ వెంకమ్మ అమ్మవారి ఆలయంలోనికి ఘట్టాలు ఏర్పాటు



**మొగల్తూరు అక్టోబర్ 13 (ఆంధ్ర పత్రిక) :** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తట గ్రామంలో గ్రామ దేవత శ్రీ వెంకమ్మ అమ్మవారు ఆలయం దాతలు సహకారంతో నూతనంగా నిర్మించారు. విజయదశమి సందర్భంగా శనివారం పూరి గుడిసెలో తాత్కాలికంగా ఉన్న అమ్మవారి ఘటాలను నూతనంగా నిర్మించిన శ్రీ వెంకమ్మ అమ్మవారి ఆలయంలోనికి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ పువ్వులు అక్షంతలు తో పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి అరటి పండ్లు నివేదించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. దాతలు సహకారంతో నూతనంగా నిర్మించిన వెంకమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి భక్తులు సుమారుగా 1000 మంది పాల్గొని ప్రసాదమును స్వీకరించారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి నూతనంగా నిర్మించిన శ్రీ వెంకమ్మ అమ్మవారి ఆలయం నందు స్థానిక భక్త సమాజం సభ్యులు భక్తి గీతాలు అలపించారు.

## కే.పీ.పాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి
# ఆలయంలో ప్రత్యేక పూజలు

**మొగల్తూరు అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ.పాలెం నార్త్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు ఆలయ వ్యవస్థాపకులు యావన దామోదర్ రావు ఆధ్వర్యంలో కందులపాటీ వారి మేరకు చెందిన కందులపాటి రామారావు అల్లుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంబాల వర ప్రసాద్-హేమలత,చెరిత, డూండీ అక్షర్ మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. వారి ఆర్థిక సహకారంతో ఆలయ ఆవరణలో సుమారుగా 800 మంది భక్తులకు



అన్నసంతర్పణ నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదమును స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# అందరూ బాగోవాలనే సూర్యనారాయణ సమభావన ఆదర్శం



**కె.కోటపాడు, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** అందరూ బాగుండాలి అందులో మనమూ ఉండాలి అనే సూర్యనారాయణ సమభావన, ఆచరణ ఇక్కడ కనబడుతోందని స్థానిక పోలీస్ సబ్-ఇనస్పెక్టర్ ఆర్.ధనుంజయ్ అన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాదికూడా దసరా పండగ సందర్భంగా తనతో పని చేస్తున్న సుమారు 80 మంది భవన నిర్మాణ కార్మికులకు తన సొంతసొమ్ము సుమారు మూడు లక్షల రూపాయలతో గృహోపకరణాలైన స్టీల్, సిల్వర్ లో వివిధ పాత్రలు, దుస్తులు, స్వీట్స్, ఫుడ్స్ ప్యాకెట్స్ ఎస్.ఐ. ధనుంజయ చేతుల మీదుగా శ్రీ రావలమ్మ బిల్డి కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు కన్నూరు సూర్యనారాయణ పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎస్.ఐ. మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే తనసంక్షేమంగా భావించిన సూర్య నారాయణ కార్మికులకు అవసరమైన గృహోపకరణాలు పంపిణీ చేయడం స్ఫూర్తి దాయకం అన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తున్న కార్మికులు భవిష్యత్తులో భవన నిర్మాణం రంగంలో రాణించాలన్నారు. పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న సూర్య నారాయణను ఈ సందర్భంగా ఎస్.ఐ ధనుంజయ్ ప్రశంసించారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణంలో సూర్యనారాయణకు వచ్చిన మంచిపేరుకు నిబద్ధతగల మీ లాంటి కార్మికులు, నాణ్యతగల మీపనితనమే అని అన్నారు. శ్రీ సత్య సాయి





భజన మండళ్ల మండల కన్వీనర్ కన్నూరు అప్పలనాయుడు మాట్లాడుతూ సుమారు 20 సంవ త్సరాలుగా మా సోదరులు సూర్యనారాయణ తనతోటి కార్మికుల సంక్షేమం, భద్రతకోసం ఏటా లక్షలాది రూపాయలు వెచ్చించడం ఆదర్శనీయం అన్నారు.

కాగా ఏటా తమకు గృహోపకరణాలను ఉచితంగా అందచేస్తున్న కన్నూరు సూర్యనారాయణకు పలువురు కార్మికులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అతిధి బోని వెంకటరావు, భవన నిర్మాణ కార్మికులు బండారు ఈశ్వరరావు, కశిరెడ్డి అప్పారావు, బండారు ఎర్రిబాబు, కశిరెడ్డి అప్పారావు, కళ్లెంపూడి దేముడుబాబు, కూంద్రపు శ్రీను, చుక్క దేముళ్ళు, గోగాడ దేముళ్ళు, చుక్క పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటరీ వర్కర్లకు దసరా
# కానుక అందజేసిన "కోడిగుడ్ల శ్రీధర్"



విశాఖపట్నం, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): స్థానిక 41 వ వార్డులో పారిశుద్ధ్య సేవలందిస్తున్న కార్మికులకు, కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైసిపి క్లస్టర్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్ దంపతులు దసరా కానుక అందజేశారు. ఆ వార్డు కార్యాలయంలో మహిళా కార్మికులకు చీర, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనం ఆరోగ్యంగా ఉంటున్నామంటే చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రత చేసే పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి ఏ పండుగ వచ్చినా ఇలా కానుక అందిస్తున్నామన్నారు. శ్రీ కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. 41 వ వార్డులో ఇటీవల జరిగిన వినాయక ఉత్సవాలు కు, ప్రస్తుతం జరుగుతున్న శరనవరాత్రి ఉత్సవాలకు జరుగుతున్న అన్నదానాలకి భారీ విరాళాలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా 41వ వార్డు ప్రజలకు, కార్యకర్తలు నాయకులుకు శ్రేయోభిలాషులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# నీటితిప్పలో ఘనంగా ముగిసిన దసరా మహోత్సవాలు

మొగల్తూరు అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కోమటి తిప్ప పంచాయతీ పరిధి నీటితిప్ప గ్రామంలో శ్రీ నాగదేవత ఆలయం నందు శ్రీ శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. ముగింపు సందర్భంగా గ్రామానికి చెందిన మెండే వీర వెంకట సత్యనారాయణ-వీర వెంకటముత్యావల్లి దంపతులు శ్రీ కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు జాను పాముల శ్రీనివాస్, కటికల వెంకటేష్, మండే మణికంఠ, ఆకన రాజేష్, అడ్డాల నాగబాబు, దొడ్డ బాబ్జి గణేష్ దాసరి శ్రీనివాస్, సుందరి హరిబాబు, గొడుగు పాటి చిరంజీవి, పోతినేడి రామకృష్ణ,విజ్జం సుబ్రహ్మణ్యం, పాశం నరేష్, అడ్డాల వారాలు, మాగంటి రామ సాయి, కొనగాల శ్రీనివాస్, కొట్టు పల్లారావు,భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. అనంతరం



ఉత్సవ శ్రీ కనకదుర్గమ్మ వారిని ప్రత్యేక వాహనంలో ఊరేగించి ఘనంగా నిమజ్జన కార్యక్రమం జరిపారు.

## బొక్కగూడెంలో ఘనంగా ముగిసిన
# దసరా మహోత్సవాలు



మొగల్తూరు, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ.పాలెం నార్త్ గ్రామం బొక్క వారిగూడెంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. ముగింపు సందర్భంగా దసరా ఉత్సవ కమిటీ మరియు బొక్క వారి గూడెం యూత్ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. గ్రామం నలుమూల నుండి సుమారుగా 1000 మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదమును స్వీకరించారు. దసరా మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఉత్సవ కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి గ్రామంలో భారీ స్థాయిలో తీన్మార్ డప్పులతో ఊరేగింపు నిర్వహించి అనంతరం నిమజ్జనం జరిపారు.

# ఎలక్ట్రికల్ వాహనాల షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే



కె.కోటపాడు, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుకునేందుకు కాలుష్య రహిత వాహనాలను వినియోగించాల్సిన అవసరం ఎంతయినా ఉందని మాడుగుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. కె.కోటపాడు-అనకాపల్లి రోడ్డులో బత్తివానిపాలెం జంక్షన్ సమీపంలో మాజీ ఎమ్మెల్యే దివంగత పూడి మంగపతి రావు తనయుడు, మేడిచర్ల ఎంపీటీసీ మాజీసభ్యుడు పూడి నారాయణమూర్తి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "నేచురేస్ ఎలక్ట్రికల్ స్కూటీస్ అండ్ బైక్స్" షో రూంను విజయదశమి సందర్భంగా టీడీపీ మాడుగుల నేత పైలా ప్రసాదరావుతో కలిసి ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షో రూం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్, మాజీ అధ్యక్షుడు సబ్బవరపు రామునాయుడు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పూడి శ్రీనివాస్, నాయకులు దాడి ఎరుకు నాయుడు, బోలెం బుల్లిదొర, పైలా నారాయణమూర్తి, కొట్టాన రాము, "పూడి" అభిమానులు బొడ్డు శ్రీను, గండేపల్లి నవీన్, యల్లపు బుజ్జి, పి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మండల మహిళా
# సాధికారత కమిటీ నియామకం
### అధ్యక్షురాలు మంగతాయారు, ఉపాధ్యక్షులు ముక్క దేవిదుర్గ





కోరుకొండ, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక) : జనసేన పార్టీ మండల మహిళా సాధికారత కమిటీ నియామకం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ కమిటీ వివరాలు మీడియాకు వెల్లడించారు. అధ్యక్షురాలిగా నారిపిరెడ్డి మంగతాయారు, ఉపాధ్యక్షురాలిగా మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ముక్క రాంబాబు సతీమణి ముక్కా దేవిదుర్గ, (కణుపూరు), సేనాపతి బంగారు పాప (గాదరాడ), గుండుపల్లి వీరగంగ (బుచ్చి%శీ%పేట), పొట్నూరి అచ్చియమ్మ (కోటికేశవరం), జల్దు ఉషా లావణ్య (కోరుకొండ),గౌరవ అధ్యక్షురాలుగా సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజ నియమితులయ్యారు. ఈసందర్భంగా మహిళా సాధికారత కమిటీ నాయకులు ఎమ్మెల్యే బలరామకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు ఇచ్చిన బాధ్యతలను విజయవంతంగా నెరవేరుస్తామని తెలియజేశారు.

## ఉప్పులూరి వారి మెరకలో
# ఘనంగా ముగిసిన దసరా మహోత్సవములు



మొగల్తూరు అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్ గ్రామం ఉప్పులూరు వారి మెరక లో వేప చెట్టు వద్ద శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు 10 రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి క్లాస్ 1 కాంట్రాక్టర్ మరియు కేపీ పాలెం గ్రామానికి చెందిన ఉప్పులూరి శ్రీనివాసరావు-పద్మావతి వారి పెద్ద కుమారుడు ఉప్పులూరి వెంకట రామకృష్ణ-చెన్ను, సాయినాథ్ ప్రజ్వల్ కృష్ణాజి మరియు ఉప్పులూరి వెంకట జనార్దన్ రావు-వెంకట సుబ్బలక్ష్మి దంపతులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖ అర్చకుడు నిబానుపూడి సంతోష్ కుమార్ పూజా కార్యక్రమాన్ని 10 రోజులు పాటు ఉదయం సాయంత్రం ఘనంగా జరిపించారు. ఆదివారం ఉదయం అమ్మవారి ప్రాంగణంలో అన్నసంతర్పణ జరిపారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 1000 మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదమును స్వీకరించారు. సోమవారం ఉదయం ఉత్సవ కనకదుర్గమ్మ వారి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి భారీ ఊరేగింపుతో తీసుకువెళ్లి నిమజ్జనం చేయనున్నట్లు దసరా ఉత్సవ కమిటీ మరియు శ్రీ కనకదుర్గ యూత్ కమిటీ సభ్యులు మా" ఆంధ్ర పత్రిక ప్రతినిధి"కి తెలిపారు.

## షిరిడి సాయిబాబా వారి
# సమాధి మహోత్సవాలు
### కోరుకొండ ఆలయాన్ని దర్శించిన ఎమ్మెల్యే బత్తుల



కోరుకొండ, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక) : కోరుకొండ శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో బాబా వారి 106 వ సమాధి మహోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దర్శించి, బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వామి వేదాంతం రామకృష్ణమాచార్యుల మంత్రోచ్చారణతో పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే బలరామకృష్ణకు ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికింది. కమిటీ ఘనంగా సత్కరించింది. సమాధి మహోత్సవంలో భాగంగా ఓం శ్రీ సాయిరాం అఖండ సాయి నామ జప యజ్ఞం నిర్వహించారు. అనంతరం బాబా వారికి పంచామృతాభిషేకం జరిగింది. విష్ణు లలిత సహస్ర పారాయణ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి, అనంతరం భక్తుల ఆర్థిక సహకారంతో విశేష అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాడి ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ అల్లు జయశ్రీ, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా శనివారం కోరుకొండ ద్వారకా సాయి నగర్‌లో ఉన్న షిరిడి సాయిబాబా వారి ఆలయాన్ని ఎమ్మెల్యే బలరామకృష్ణ దర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వాచర్ల రామకృష్ణ, తగరంపూడి గణపతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వరాజ్య పోరాటానికి
# ప్రజల్ని చైతన్యపరచిన డా.బ్రహ్మజ్యోసుల



రాజమహేంద్రవరం, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): స్వరాజ్య పోరాటానికి ప్రజల్ని చైతన్యపరచిన డా.బ్రహ్మజ్యోసుల పరివాహక ప్రాంతంలో స్వాతంత్ర సమరోద్యమంలో చైతన్య పరిచిన డా.బ్రహ్మ జ్యోసుల సుబ్రహ్మణ్యం అని ఆంధ్ర కేసరి యువజన సమితి కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్ అన్నారు. డా. బ్రహ్మజ్యోసుల 133వ జయంతి సుబ్రహ్మణ్య మైదానంలో శనివారం నాడు ఆయన విగ్రహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు దేశి రెడ్డి బలరామ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాదిరాజు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం బలపడ్డానికి సీతానగరం గౌతమి సత్యాగ్రహ ఆశ్రమం ఒక కారణమన్నారు. బ్రహ్మజ్యోసుల వారే ఈ ఆశ్రమాన్ని స్థాపించారని ఆ ఆశ్రమానికి వందేళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఆ ఆశ్రమం నుంచి ఎందరో దేశభక్తులు తయారయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో క్రొవ్విడి సుబ్రహ్మణ్యం, దుర్వాసుల సత్యనారాయణ, తొక్కుల రమేష్, సాయిబాబా, సమాజ సేవకులు పి.వి.ఎస్ కృష్ణారావు, సమితి కోశాధికారి గుడిపాటి గౌతం తదితరులు పాల్గొన్నారు.

## పర్వతవర్ధినీదేవికి
# బంగారు సూత్రాలు





గోకవరం, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): గోకవరంలో శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో పర్వత వర్ధినీదేవికి గ్రామానికి చెందిన తుమ్మల రామకృష్ణ (చిన్నబ్బు) దంపతులు ఎనిమిది గ్రాముల బంగారు సూత్రాలు అందజేశారు. సుమారు రూ.60 వేలు విలువ చేసే బంగారు సూత్రాలను ఆదివారం ఆలయ అర్చకులకు అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం మంగళసూత్రాలను అమ్మవారికి అలంకరించారు.

## జనసేన కోరుకొండ
# గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తాటికొండ



కోరుకొండ, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): మండల కేంద్రమైన కోరుకొండ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షునిగా తాటికొండ వెంకట రామకృష్ణ (శ్రీను) నియ మితుల య్యారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విజయానికి శ్రీను విశేష కృషి చేశారు. కోరుకొండ గ్రామపంచా యతీకి గతంలో ఉప సర్పంచ్‌గా ఉండి, ఇన్చార్జి సర్పంచిగా బాధ్యతలు నిర్వర్తిం చారు. తాటికొండ శ్రీను ఎంపిక పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా శ్రీను మాట్లాడుతూ, మండల కేంద్రమైన కోరుకొండలో జనసేన పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

జనసేన పార్టీ యువత, నాయకులతో పాటు ఎన్డీఏ నాయకులను సమన్వయ పరచుకుని ఎమ్మెల్యే బలరామకృష్ణ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. తనకి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే బలరామకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేటి నుంచి పుట్టపర్తి నియోజకవర్గంలో పల్లె పండుగ వారోత్సవాలు



పుట్టపర్తి, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): సమగ్ర గ్రామీణ అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 14 నుంచి 19 వరకు పుట్టపర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో "పల్లె పండుగ" వారోత్సవ కార్యక్రమాలు చేపట్టనున్నారు. అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.20 కోట్లతో అన్ని పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో సిసిరోడ్లు, డ్రైనేజి, కల్వర్టు నిర్మాణ పనులకు భూమిపూజ చేయనున్నారు. ఎమ్మెల్యే తోపాటు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాదికి నియోజకవర్గంలో మంజూరైన 20 కోట్ల నిధులతో ఈ పనులు ఆయా పంచాయతీల్లో చేపట్టనున్నారు. ముందుగా కొత్తచెరువు మండలంలో

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ

ఈనెల 14న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కొత్తచెరువు పంచాయతీలో అభివృద్ధి పనులకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలసి భూమి పూజ చేస్తారు.అదే రోజున మండలంలోని లోచర్ల పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. 14న కొత్తచెరువు మండలంలోని పంచాయతీలు కొత్తచెరువు, లోచర్ల. 15న పుట్టపర్తి మండలం కప్పలబండ, జగరాజుపల్లి, వెంకటగారిపల్లి,పెడబల్లి పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారు. 16న బుక్కపట్నం మండలం బుక్కపట్నం, బుచ్చయ్యగారి పల్లి, సిద్దరాంపురం. 17న నల్లమాడ మండలం నల్లమాడ పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. 18న ఓడిచెరువు మండలం ఓడిచెరువు,సున్నంపల్లి పంచాయతీల్లో. 19న అమడగూరు మండలం అమడగూరు, గుండువారిపల్లి పంచాయతీల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు.కావున పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో జరిగే అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిచే భూమి పూజ కార్యక్రమానికి పైన ప్రకటించిన తేదీల్లో హాజరవుతారని,కావున అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు,పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పల్లె క్యాంపు కార్యాలయం నుండి ఓ ప్రకటనలో తెలియజేశారు.

## అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న
# కిరాణా షాపుపై పోలీసులు దాడి

ప్రత్తిపాడు, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పరిధిలోని ధర్మవరం గ్రామంలో నిత్యావసర వస్తువులు కిరాణా సామాన్లు విక్రయించే. షాపులో నిబంధనలకు వ్యతిరేకంగా లిక్కర్ బాటిల్స్ అమ్మకాలు జరుగుతున్నాయని ప్రత్తిపాడు పోలీసులకు సమాచారం అందింది. కాగా ప్రతిపాడుకు ఇటీవల సబ్ ఇన్స్పెక్టర్గా వచ్చిన లక్ష్మీకాంతం మండలంలో నాటు సారా తయారీ కేంద్రాలతో పాటు అక్రమ సారా రవాణా అక్రమ సారావ్యాపారం సాగించే వాటిపై దృష్టి సారించారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం ధర్మవరంలోని దుర్గా భవాని కిరాణా షాపుపై దాడి చేసి 23 లిక్కర్ బాటిల్స్‌ను ఎస్సై స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మీ కాంతం వివరించారు.





# సమాజలోపాలు సరిదిద్దగలిగేది కవిత్వమే

రాజమహేంద్రవరం, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక): సమాజ లోపాలు సరిదిద్ద గలిగేది కవిత్వంమేనని ఎస్ కే వి టి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎబిల్ రాజబాబు అన్నారు. కళా గౌతమి సంస్థ, ప్రతి రెండో ఆదివారం జరిగే రచయితల సమావేశం కందుకూరి నాటక సమాజంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజబాబు మాట్లాడుతూ, కవిత్వం ప్రజల జీవితాన్ని ప్రభావితం చేసి , సామాజిక మార్పుకు దోహదం చేస్తుందని అన్నారు. కళా గౌతమి అధ్యక్షులు డాక్టర్ పీవీబి సంజీవరావు మాట్లాడుతూ, శరదృతువులోని దసరా దీపావళి పండగలు చెడుపై మంచిని సాధించిన విజయానికి ప్రతీకలుగా సర్వమానవళి ఆచరిస్తుందని అన్నారు. కవులు రచయితలు పాల్గొన్న ఈ సమావేశంలో యార్లగడ్డ మోహన్ రావు శరదృతువు స్త్రీ యొక్క సాధికారతపై పద్యాలు వినిపించారు. ముంగండి సూర్యనారాయణ శారదా మాత విశిష్టతను పద్య రూపంలో గానం చేశారు. మల్లెమాల గోపాలరావు దీపావళి ప్రత్యేకతను స్త్రీతో పోల్చి కవిత్వాన్ని చెప్పారు. వి.వి. సుబ్రహ్మణ్యం, ఏ. కోదండరావు దసరా జాతరను తన కవిత గానంలో వినిపించారు. ఈ కార్యక్రమంలో పీసపాటి నరసింహమూర్తి, యువ రచయితల సంఘ అధ్యక్షుడు చీర్ల సీతారామ నాయుడు , రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ కే వి టి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎబిల్ రాజబాబు



## జిల్లా వ్యాప్తంగా 253 గ్రామ పంచాయతీల పరిధిలో

# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు

### అక్టోబర్ 14 నుంచి 20 వరకూ షెడ్యూలు ఖరారు

### ప్రజా ప్రతినిధులు సమక్షంలో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకి శ్రీకారం

### కలెక్టరు పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీల వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని 253 గ్రామ పంచాయతీ లలో 938 పనులను రూ.8315 .19 లక్షల అంచనాతో ఉపాధి హామి పథకం పనులను చేపట్టడం జరుగు తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 14 నుంచి 20 వ తేదీ వరకు ఏడు నియోజక వర్గాలలో స్థానిక శాసన సభ్యులు ఆధ్వర్యంలో వారోత్సవాలు కోసం రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నట్లు ఆమె తెలియ చేశారు.

నిడదవోలు మండలం సింగ వరం గ్రామంలో రూ.30 లక్షలు 98 వేల తో చేపట్టనున్న ఆరు సి సి రహదారి పనులకు శంకు స్థాపన రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు



తెలిపారు. వారోత్సవాలలో నియోజక వర్గాలు వారీగా ఆయా ప్రజా ప్రతి నిధులు సమక్షంలో శంఖు స్థాపన ద్వారా చేపట్ట నున్న పనుల వివరాలు అనపర్తి నియోజకవర్గం పరిధిలో 195 పనులు రూ.1236.57 లక్షలు , కొవ్వూరు 44 పనులు రూ.364 లక్షలు , రాజమండ్రీ రూరల్ 251 పనులు రూ.1771 లక్షలు, జగ్గంపేట (గోకవరం మండలం) 59 పనులు రూ.1143.89 లక్షలు , గోపాలపురం 81 పనులు రూ.1026.70 లక్షలు , నిడదవోలు 211 పనులు రూ.1238.33 లక్షలు , రాజానగరం 97 పనులు రూ.1534.70 లక్షలు.

## ప్రొఫెసర్ సాయిబాబా మృతికి

# ఐ లాడ్జ్ ఆంధ్రప్రదేశ్ కమిటీ ప్రగాఢ సానుభూతి

**ప్రత్తిపాడు అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** కాకినాడ జిల్లా ప్రతిపాడు మండల కేంద్రంలోని ఐలాజ్ ఆంధ్రప్రదేశ్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ సాయి బాబా మృతి పై తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. (ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా) అనారోగ్యంతో దీర్ఘకాలంగా చికిత్సని పొందుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో గత రాత్రి కన్నుమూశారు. ప్రొఫెసర్ సాయిబాబా కుటుంబ సభ్యులకు స్నేహితులకు ఐ లాడ్జ్ఆంధ్ర ప్రదేశ్ కమిటీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది.ప్రొఫెసర్ సాయిబాబా ప్రాథమిక హక్కులను కాపాడడంలో న్యాయవ్యవస్థ విఫలమైంది.సుదీర్ఘమైన, క్రూరమైన జైలు శిక్ష ఆయన ఆరోగ్యాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది .ప్రొఫెసర్ సాయిబాబా మరణం సంస్థాగత హత్య. ఫాసిస్ట్ పాలన' భిన్నాభిప్రాయా లను అణిచివేయడం ,రాజకీయ అసమ్మతి



వాదులను జైలు పాలు చేయడం 'తమ హక్కుగా భావిస్తుంది. వంటి క్రూరమైన చట్టాలను ఉపయో గించి ఇష్టానుసారం లా ఆర్డర్ ను తమ జేబు సంస్థగా దుర్వినియోగం చేయడం ప్రభుత్వాలకి అలవాటుగా మారింది. అన్యాయంగా ,అనవసర ఆరోపణలతో అనేకమంది ఇప్పటికీ బెయిల్ లేకుండా జైలులో మగ్గుతున్నారు .రాజకీయ ఖైదీలు అందరినీ విడుదల చేయాలని, ప్రజా వ్యతిరేక క్రూర చట్టాలను రద్దు చేయాలని ఐలాజ్ డిమాండ్ చేస్తుంది. రాజకీయ భిన్నాభిప్రాయా లను నేరంగా పరిగణించే వ్యవస్థను అంతం చేయడం అందరి కర్తవ్యం.క్రిమినల్ న్యాయ వ్యవస్థను ఆయుధంగా మార్చుకోవడం ద్వారా ప్రొఫెసర్ సాయిబాబా వంటి ఉద్యమకారులను సంవత్సరాల తరబడి చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, క్రూరమైన హింసకు గురి చేయడం దుర్మార్గం. చట్టాల ద్వారా పాలన చేసే వ్యవస్థను నిరసిద్దాం .సాయిబాబా కుటుంబ సభ్యులకు మన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ప్రత్తిపాడు బారాసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ హైలాండ్ కమిటీ సభ్యుడు అడ్వకేట్ బుగత శివ ఐ లాడ్జ్ కమిటీ తరపున పత్రిక ప్రకటన విడుదల చేసి స్థానిక విలేకరులకు అందజేశారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే క్రికెట్ టోర్నమెంట్



**అమడగూరు, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే క్రికెట్ టోర్నమెంట్ లను నిర్వహిస్తున్నామని అమడగూరు యూత్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం నందు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మారుమూల గ్రామమైన అమడగూరు ప్రాంతంలో ఉన్న యూవతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు మండల గ్రామ పెద్దల సహకారంతో యూత్ అసోసియేషన్ తరుపున క్రికెట్ టోర్నమెంట్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు పెద్ద ఎత్తున ట్రోఫీలు కూడా అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు రెడ్డి,టీడీపి యువ నాయకుడు శ్యాంబాబు నాయుడు,గోవిందు నాయుడు,దొడ్డం నరసింహమూర్తి,మాజీ ఎంపీపీ రామచంద్ర,తదితర

### అమడగూరు యూత్ అసోసియేషన్

నాయకులు మాట్లాడుతూ...యూత్ అసోసియేషన్ తరపున చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ క్రీడలల్లోనే కాకుండా,యువత సమాజం పట్ల గౌరవం,సేవా భావం నింపుకొని ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్న యూత్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు.అనంతరం శ్యాంబాబు నాయుడు అసోసియేషన్ కి నగదు రూపంలో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో భోజన ఏర్పాటు చేసిన రామంజులు కి ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నాగార్జున,కార్యదర్శి అశోక్,శివ,నరసింహ,సులేమాన్,టైలర్ రామంజులు,యశ్వంత్,చందు,సాయికృష్ణ,బషీర్,కలేషా,రేవన్,రాజు,పవన్,యువత్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన శరన్నవరాత్రి మహోత్సవాలు

### బయ్యనగూడెంలో బోనాలతో ఊరేగింపు చేసిన భక్తులు

### కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెంలో బోనాలతో ర్యాలీగా వెళుతున్న మహిళ భక్తులు

### కొయ్యలగూడెం మండలం నరసన్నపాలెంలో రాజరాజేశ్వరి దేవి అలంకరణతో కనకదుర్గమ్మ

### కొయ్యలగూడెం శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ ఆలయం వద్ద నిర్వహించిన ప్రసాదం లడ్డువేలంలో లడ్డూను

### దక్కించుకున్న యువతకి అందజేస్తున్న పాలకవర్గ సభ్యులు



**కొయ్యలగూడెం అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** కొయ్యలగూడెం:దసరా మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి.నవరాత్రుల సందర్భంగా వివిధ రూపాలతో అలంకరింపబడి పూజలు అందుకున్న కనకదుర్గమ్మను విజయదశమి సందర్భంగా రాజరాజేశ్వరి అలంకరణతో ఆలయాలలో భక్తులు పూజించారు. కొయ్యలగూడెం, నరసన్నపాలెం,వై జంక్షన్, బయ్యన గూడెం, కన్నాపురం, రాజవరం,పొంగుటూరు, ఎర్రంపేట ,అచ్యుతాపురం లలో కనకదుర్గమ్మ ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలతో ప్రారంభమై సాయంత్రం కలస పూజతో ఉత్సవాలు ముగిసాయి. అమ్మవారికి ప్రసాదంగా సమర్పించిన లడ్డుని 18 వేల రూపాయలకు విగ్గిన శ్రీజా నాయుడు దక్కించుకున్నారు. కొయ్యల గూడెంలోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద సోమవారం మధ్యాహ్నం మహా అన్న సమారాధన నిర్వహించనున్నారు. కాగా బయ్యన



గూడెం గ్రామంలో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న బోనాల జాతర కార్యక్రమాన్ని విజయదశమి సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండువేల మందికి పైగా మహిళలు బోనాలను శిరస్సులపై పెట్టుకుని పెద్ద రామాలయం నుండి సరిపల్లి రోడ్డులోని శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ ఆలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు.

# నేటి నుండి రాజానగరంలో పల్లె పండుగ

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

### ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెల్లడి

**కోరుకొండ, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక)** : పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజకవర్గంలో సోమవారం నుండి గ్రామాలలో పలు అభివృద్ధి కార్య క్రమాలకు శ్రీకారం జరుగు తుందని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలియజేశారు. రాజానగరం నియోజక వర్గంలో వారం రోజులపాటు తెలుగుదేశం పార్టీ నియో జకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకు స్థాపనకు చేయడం జరుగుతుందన్నారు. 73 పంచాయతీలు, 84 గ్రామాల్లో కనీవిని ఎరుగని విధంగా రికార్డు స్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో అతిపెద్ద పల్లె పండుగ నిర్వహిస్తు న్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. రాజానగరం నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి సీనియర్ నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, పంచాయతీ అధికారులు పల్లె పండుగ పంచాయతీ



వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. రాజానగరం మండలంలో సోమవారం ఉదయం 9.00 గంటలకు సీతారామపురం,10.00 గంటలకు కలవచర్ల, 10.45 గంటలకు నరేంద్రపురం, 11. 30 కొత్త వెలుగు బంధ, 12.30 గంటలకు పాతవెలుగు బంద, 1.00 గంటకు భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2.00 గంటలకు రామస్వామిపేట, 2. 30కు పల్లకడియం, 3. 00కు కానవరం, 03.30కు ఫరిజెల్లిపేట, 4. 00కు రాజానగరం, 4. 30కు సూర్యారావుపేట, 5.00కు చక్రద్వారబంధం గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన జరుగుతుందన్నారు. సుపరి పాలనే ధ్యేయంగా, వేసే ప్రతి అడుగు పారదర్శకంగా ఉంటుందన్నారు. పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు.

# ఇథనాల్ పరిశ్రమ ఇక్కడ నుండి తరలించే వరకు పోరాటం

**కోరుకొండ, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి ఇథనాల్ పరిశ్రమ బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే ఆ పరిశ్రమ ఇక్కడ నుండి తరలించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగించడం జరుగుతుందని జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోటి శివ గణేష్ తెలియజేశారు. గోకవరం మండలం అచ్యుతాపురం, గుమ్మళ్ళదొడ్డి, బాబాజీపేట, వెదురుపాక గ్రామాలలో బాధిత ప్రజలతో కలిసి శివగణేష్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుమ్మళ్ళదొడ్డి పరిసర నాలుగు గ్రామాలకే కాకుండా మండలంలోని పలు గ్రామాలకు, సరిహద్దు మండలంలోని వేరే గ్రామాలకు ఈ ప్రభావం ఉంటుందని ఆయన వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో ఆయన సూచనల మేరకు ఇథనాల్ పరిశ్రమ వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు అసౌకర్యాలపై ప్రజలకు అండగా నిలిసి కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని వెల్లడించారు. ప్రజలను ఇబ్బంది పెట్టే ఈ పరిశ్రమ ఇక్కడి నుండి తరలించే వరకు పోరాటం సాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. జనావాసాల మధ్య ఈ పరిశ్రమ ఏర్పాటు చేయటం సరైన చర్య కాదని ఆయన స్పష్టం చేశారు. గుమ్మళ్ళదొడ్డి గ్రామానికి చెందిన స్థానిక నాయకులు అబిరెడ్డి రాంబద్రం మాట్లాడుతూ, ఈ సమస్యపై నాలుగు గ్రామాల ప్రజలు పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి సమస్య తీసుకెళ్లడం జరిగిందని సమస్య పరిష్కారానికి ఆయన చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమ వల్ల భరించలేనంతగా దుర్గంధం వెదజలుతుందని తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలియజేశారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్తామని, నాలుగు గ్రామాల ప్రజల సంతకాల సేకరణ కూడా చేసి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఉన్నతాధికారులకు ఈ సమస్య తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల రత్నాజీరావు, అచ్చుతాపురం మాజీ ఎంపీటీసీలు నల్లల వెంకన్నబాబు, మాసారపు అప్పారావు, యువ నాయకులు అధికారి కృష్ణ ప్రసాద్,అబ్బిరెడ్డి నరేంద్ర, గోకవరం

### బాధితులకు అండగా వెన్నంటి కాంగ్రెస్ పార్టీ

### నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మరోతి శివ గణేష్



మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండా శ్రీను, బొల్లం బాపిరాజు, కోలపర్తి వీరవెంకటరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. అచ్యుతాపురం, బావాజీపేట, వెదురుపాక గ్రామాల్లో నిర్వహించిన సమావేశాలలో ఆయా గ్రామాల, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పరింపూడి పంచాయతీలో రహదారుల ఆక్రమణలు

### కొయ్యలగూడెం పరింపూడి పంచాయతీ కార్యాలయం వీధి

### కొయ్యలగూడెం లో వడ్డీల పేటకు వెళ్లే వీధి ఆక్రమణకు గురి అయిన దృశ్యం.

### గవర్నమెంట్ హాస్పటల్ వీధి.

### టీటీడీ కల్యాణ మండపం వీధి.

### తొమ్మిదో వార్డు స్కూలు వీధులు ఆక్రమణలకు గురి ఐనా సంఘటన

**కొయ్యలగూడెం అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** కొయ్యల గూడెం మండలం పరింపూడి పంచాయతీ వీధులు ఆక్రమణలకు గురి అవుతున్నాయి అని ప్రజలు గగ్గోలు పెడు తున్నారు దీంతో రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయని గ్రామంలోని అంతర్గత రోడ్లు కూడా ట్రాఫిక్‌కి గురి అవుతుండడం విడ్డూరంగా ఉందని అంటున్నారు .ఏకంగా పాత పరింపూడి కార్యాలయం వీధి ఆక్రమణలకు గురి అయినా పాలకవర్గ సభ్యులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ కల్యాణ మండపం మొదలు కొని యూనియన్ బ్యాంక్ వరకు ఉన్న వీధులు ఆక్రమణలకు గురి కావడంతో ఆయా ప్రాంతాలలో నూతనంగా ఇళ్ళు నిర్మించుకుంటున్న వారికి మెటీరియల్ వెళ్లే మార్గం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.దీనిపై పంచాయతీకి ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది అని వారు ఆవేదన చెందారు. స్కూల్ బస్సులు రోడ్లలోకి రావడానికి వీలు లేకపో వడంతో మెయిన్ రోడ్డుపై విద్యార్థులను నిలబెట్టాల్సి వస్తుందని దీంతో ఒక్కోసారి వాహనాల దూకుడుకి భయపడాల్సి వస్తుందని తల్లితండ్రులు ఆవేదన చెందుతున్నారు.చిన్నపాటి ఫంక్షన్లను కూడా ఇళ్ల వద్ద చేసుకోలేకపోతున్నామని



కాస్త కూస్తో స్థితిమంతులు ఫంక్షన్ హాళ్ళు ఆశ్రయిస్తుంటే తామ మాత్రం ఏ విధమైన వేడుకలు నిర్వహించు కోలేకపోతున్నామని వడ్డీల పేటకు చెందిన ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ రికార్డుల ప్రకారం ఆరు నుంచి ఎనిమిది గజాల వెడల్పు కలిగినటువంటి రోడ్లు ఆక్రమణలతో నాలుగు గజాల వరకు కుదించుకుపోయాయని ఆరోపిస్తున్నారు.



అత్యవసర సమయంలో 108 వాహనాలు వీధులలోకి రాకపోవడంతో గర్భిణీ స్త్రీలను ద్విచక్ర వాహనాలపై హైవే మీదకు తీసుకువచ్చి అత్యవసర వాహనాలను ఎక్కించాల్సి వస్తోందంటూ తమ బాధలు వ్యక్తం చేశారు. పంచాయతీ దీనిపై స్పందించి రోడ్ల ఆక్రమణలు తొలగించాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.

# నేను పుట్టక ముందే తనకాల రాజకీయ రంగప్రవేశం

### మెట్ట గ్రామాలకు సాగునీరు తాగునీరు కోసం ఆయన కృషి

### తనకాల విశిష్ట సేవా పురస్కారం సభలో ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక) :** అపర భగీరధుడుగా విశిష్ట సేవా పురస్కారం అందుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు నేను పుట్టక ముందే రాజకీయరంగప్రవేశం చేశారని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. కోరుకొండ గ్రామ ఎన్డీఏ నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం తనకాల నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జరిగిన సభకు ఎమ్మెల్యే బలరామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కోరుకొండ ఎన్ డి ఏ నాయకులు బదిరెడ్డి దొర, కర్రి వీర గణేష్, కటకం చలం పచ్చారి నరసింహమూర్తి తదితరుల ఆధ్వర్యంలో తనకాల నాగేశ్వరరావును ఎన్డీఏ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ, ఆయన జడ్పిటిసిగా ఏం సి చైర్మన్గా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తెలుగుదేశం పార్టీలో అనేక కీలక పదవులు నిర్వహించారని, అదేవిధంగా మెట్ట ప్రాంతమైన త్రాగునీరు, సాగునీరు కోసం ఇబ్బందులు పడుతున్న ఈఏరియాలో ఆనాటి నుండి నేటి వరకు పాలకులతో ఉన్న అనుబంధం వల్ల వారికి మంచి సూచనలు చేసి, గోదావరి జలాలను మెట్ట ప్రాంత గ్రామాలకు అందించడంలో ఆయన పాత్ర ఉందని ప్రశంసించారు. తన స్వగ్రామమైన గాదరాడ గ్రామంలో తాను ఏడవ తరగతి చదువుతున్న రోజుల్లో త్రాగడానికి నీళ్లు లేని పరిస్థితి ఉండేదని, అప్పట్లో తనకాల నాగేశ్వరరావు తన గ్రామంలో మంచినీటి ట్యాంకు నిర్మించి త్రాగునీరు అందించిన ఘనత ఆయనదేనన్నారు. అపర భగీరథుడిగా విశిష్ట సేవా పురస్కారానికి తనకాల అర్హుడని ఎందుకు తన గ్రామంలో ఆయన అందించిన సేవలే నిదర్శనం అన్నారు. ఆయన సేవలు ఈసందర్భంగా కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, పార్టీ విధేయుడిగా, సీనియర్ నాయకుడుగా ఉన్న, తనకాల నాగేశ్వరరావు ఎన్నో సేవలు అందించారని తెలియజేశారు. ఆయన సేవలను ఈసందర్భంగా వివరిస్తూ, బొడ్డు వెంకటరమణ చౌదరి అభినందించారు. ఈసభలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, జనసేన పార్టీ నాయకులు అడపా శ్రీనివాస్, టిడిపి నాయకులు అడపా వీరబాబు, మల్ల అప్పలనరసరావు, మద్దాల రమణ, బిజెపి నాయకురాలు ఎం.రజని, తదితరులు నాగేశ్వరరావు సేవలను గుర్తుచేస్తూ ప్రశంసించారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ముక్క రాంబాబు, వి భూపతిరావు, ఎస్ వెంకటేశ్వరరావు, దాశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటరమణ చౌదరి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు ఆయనను భారీ పూలమాలతో ఘనంగా సత్కరించారు. కోరుకొండ, శ్రీరంగపట్నం గ్రామం నుండి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎన్డీఏ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెన్నమ్మ ఒడిలోకి దుర్గమ్మ తల్లి

- అంతరించిపోతున్న సంప్రదాయాలను చాటి చెప్పిన సాయి నగర్ వాసులు
- తెలుగు సంప్రదాయ సాంస్కృతి ఉట్టిపడేలా కోలాటాలు



**సిద్ధవటం అక్టోబర్ 13 (ఆంధ్రపత్రిక) :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత పది రోజులుగా వివిధ వివిధ వేషధారణలతో ప్రత్యేక పూజలు అందుకున్న సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామం సాయినగర్ లో కొలువుతీరిన శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారు ఆదివారం పెన్నమ్మ ఒడిలోకి విజయదుర్గాదేవి అంతరించిపోతున్న సంప్రదాయలను చాటిచెప్పితూ తెలుగు సంప్రదాయాల సాంస్కృతి ఉట్టిపడేలా ప్రత్యేక కోలాటాలతో గ్రామంలో పురవీధుల్లో గ్రామోత్సవం వైభవంగా జరిగింది.గత ఆరు సంవత్సరాలుగా శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి గ్రామంలో ఎటు చూసినా కూడా బంధుమిత్రులతో ఆడబిడ్డలతో గ్రామంలో జన సంద్రోహంతో ఈ కార్యక్రమాలు జరిగాయి అటు చిన్నారులు వివిధ అమ్మవారి వేషధారణలతో వేసిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఉప్పరపల్లి గ్రామం సాయినగర్ లో ఉన్న రామభద్రయ్య కుమారులు పుత్తబాబు, నాగభూషణం వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు సమకూర్చారు.

ఈ సందర్భంగా పి.ఆర్ బి హ్యాండ్లూమ్ అధినేత పుత్త బాబు మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాయినగర్ లో విజయదుర్గాదేవి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజు వివిధ వేషధారణ అలంకరణలతో భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా ఘనంగా ఏర్పాటు చేశామని ముగింపు సందర్భంగా విజయ దుర్గా దేవి అమ్మవారిని ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటలు భాజా భజంత్రీల మధ్య పాత మాధవరం పెన్నా నదిలో నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని ఈ ఉత్సవాల్లో సహకరించిన భక్తులకు మరియు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# హజ్ యాత్రకు ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు కల్పించాలి

## కాంగ్రెస్ పార్టీ నేత సయ్యద్ సలావుద్దీన్



**కడప అక్టోబర్ 13(ఆంధ్రపత్రిక):** హజ్ యాత్ర 2025కు దరఖాస్తులు నమోదు కొరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన ముగింపు సమయానికి ఆంధ్ర రాష్ట్రం నుండి దాదాపు రెండు వేల మంది దరఖాస్తు చేసినట్టు తెలుస్తోందని ప్రముఖ సంఘసేవకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు.ఆదివారం నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దరఖాస్తు చేసుకున్న వారిలో అత్యధిక శాతం హైదరాబాద్, బెంగళూరు,ఎంబర్కేషన్ పాయింట్ల నుండి వెళ్లేందుకు ఆసక్తి చూపగా, విజయవాడ ఎంబకేర్షన్ నుండి అతి తక్కువ మంది వెళ్లేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తోందని చెప్పారు 2 ఎంబర్కేషన్ పాయింట్లతో పోలిస్తే, విజయవాడ ఎంబర్కేషన్ నుండి వెళ్లే యాత్రికులకు2023 లో 80,000/రూపాయలు 2024 లో 68000/రూపాయలు అదనపు భారం పడగా, ఈ రెండు సంవత్సరాలలో యాత్రికుల పై పడిన భారాన్ని అప్పటి ప్రభుత్వమే బరాయించింది, 2025 హజ్ యాత్రకు అదనంగా ఎంత చెల్లించవలసి ఉంటుందో! తెలియకపోవడంతో హైదరాబాద్,బెంగళూరుల నుండి వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తుందని అన్నారు గత సంవత్సరం ఆంధ్రరాష్ట్ర హజ్ యాత్రికులు దాదాపు 90 శాతం మంది విజయవాడ ఎంబర్కేషన్ నుండి వెళ్లేందుకు గత ప్రభుత్వం ఏర్పాట్లు చేసి,యాత్రికులు పై అదనంగా పడిన భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించింది. ఈ సంవత్సరం దరఖాస్తు చేసుకున్న యాత్రికుల్లో ఐదు శాతం మంది కూడ విజయవాడ ఎంబర్కేషన్ నుండి వెళ్లేందుకు ఆసక్తి గా లేక పోవటానికి ప్రధాన కారణం గత ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత ప్రభుత్వం చెల్లిస్తుందో, లేదో అనే అనుమానంతో పాటు సరైన భరోసా ఇవ్వక పోవటమే అనే విమర్శలు వెలువెత్తుతున్నాయని చెప్పారు విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్ నుండి యాత్రికులు సరైన సంఖ్యలో ప్రయాణించని పక్షంలో ఎంబర్కేషన్ పాయింట్ హజ్ యాత్రకు రద్దు అయ్యే టువంటి అవకాశం కూడ ఉండవచ్చని పలువురు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. హజ్ యాత్రికులకు గతంలో ఇచ్చే రూ 60,000/, రూ 30,000/లు ఫైనాన్షియల్ అసిస్టెంట్స్ ను పెంచి లక్ష రూపాయలు ఇస్తామ ని ,ఎన్నికల్లో ఇచ్చిన హామీను కూటమి ప్రభుత్వం అమలుపరిచి విజయవాడ నుండి వెళ్లే యాత్రికుల పై పడే అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని పలువురు కోరుతున్నారని చెప్పారుఎన్నికలకు ముందే గత ప్రభుత్వం హజ్ యాత్రికులుకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ నందు 2024 హజ్ యాత్రికుల ఫైనాన్షియల్ అసిస్టెంట్స్ ను మంజూరు చేసి సంబంధిత హాజీల వివరాలను సి ఎఫ్ ఎం ఎస్ కు రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా పంపిన అనంతరం ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఇంతవరకు వారికి అంద చేయలేదని పలువురు ఆరోపిస్తున్నారు గత ప్రభుత్వంపై వ్యతిరేకతతో హజ్ యాత్రికులుకు ఇబ్బంది కలిగే విధంగా కాకుండ, గత ప్రభుత్వం కన్న భేషుగా హజ్ యాత్ర ఏర్పాట్లను చేసి, వారిపై పడుతున్న అదనపు భారాన్ని ప్రభుత్వమే బరాయించి, హజ్ యాత్ర ప్రయాణానికి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సలావుద్దీన్ కోరారు

# బకాయిల చెల్లింపులో జాప్యం తగదు...!

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులో జాప్యం తగదని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ జెఏసి సెక్రెటరీ జనరల్ కె.ఎస్.ఎస్. ప్రసాద్ పేర్కొన్నారు



**కడప అక్టోబర్ 13 (ఆంధ్రపత్రిక):** ఆదివారం కడపలోని యుటిఎఫ్ భవన్లో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించడంలో గత ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ సొమ్ములను సైతం గత ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్ళించిందని ఆరోపించారు. ప్రావిడెంట్ ఫండ్ రుణాలతో పాటు, ఏపీజిఎల్ఐ రుణాలు, అంతిమ చెల్లింపులు, సరెండర్ లీవ్ బకాయిలు, డిఏ బకాయిలు, గత పిఆర్సి బకాయిలు చెల్లింపులకు నోచుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 22వేల కోట్ల పైబడిన బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు, తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలన్నింటిని వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించలేదన్నారు. 2023 జూలై ఒకటవ తేదీ నుండి 12వ పిఆర్సి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ గత పాలకుల వైఖరి వల్ల పిఆర్సి అమలుకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం సైతం 12వ పిఆర్సి అమలుపట్ల చిత్తశుద్ధి కనపరచడం లేదని ఆరోపించారు. దసరా కనుకగా మధ్యంతర భృతినైనా ప్రకటిస్తారని ఆశగా ఎదురుచూసిన ఉద్యోగుల ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. పెండింగ్ డిఏ లను సైతం విడుదల చేయకపోవడం తగదన్నారు. పిఆర్సి నూతన కమిషన్ ను తక్షణం ఏర్పాటు చేయాలని, పిఆర్సి అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు విద్యాబోధనలో మెలుకువలను పెంపొందించేందుకు ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసి వృత్యంతర శిక్షణలను ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని, అయితే ఈ శిక్షణలను ఏ జిల్లాకు ఆ జిల్లాలోని నిర్వహించాలని కోరారు.ఉపాధ్యాయు లకు ఇచ్చే శిక్షణలను వేసవి సెలవులలోనే ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు ప్రభుత్వాల దృష్టికి తెచ్చినా పెడచెవిన పెడుతున్నారన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో శిక్షణల వల్ల పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలున్న వారిని, 55 ఏళ్లు దాటిన వారికి శిక్షణ నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు.ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే కృషి చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, జిల్లా కార్యదర్శులు ఎ.శ్రీనివాసులు, డి.క్రిష్ణారెడ్డి అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.హరి ప్రసాద్, షేక్ జాబీర్, జిల్లా కార్యదర్శి పి.వెంకటసు

# చోళ సముద్రంలో ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి గ్రామోత్సవం



**హిందూపురం, అక్టోబర్ 13 (ఆంధ్రపత్రిక) :** లేపాక్షి మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శరన్నవరాత్రుల పూజలు ముగింపు సందర్భంగా విజయదశమి పర్వదినాన శనివారం ఆశేష భక్తుల నడుమ వేదమంత్రాలతో శ్రీ చౌడేశ్వరి దేవి మూలవిరాట్ విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆశేష భక్త జన సందోహం నడుమ శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సాహ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని గ్రామోత్సవం గావించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తాదులు అమ్మవారిని ఆలయం వద్ద నుండి జమ్మి చెట్టు వరకు ఊరేగింపు గావించారు.జై మాత జై జై చౌడేశ్వరి దేవి అనే నామస్మరణంతో చౌడేశ్వరిదేవిని ఊరేగించారు. శ్రీ చౌడేశ్వరి దేవిని జమ్మి చెట్టు ప్రదర్శన గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శరన్నవరాత్రుల ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో కరణం రమానందన్, మండల వైసీపీ కన్వీనర్ నారాయణస్వామి, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్, టిడిపి నాయకుడు ప్రభాకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలు తొలగింపు



**బద్వేలు అక్టోబర్13 (ఆంధ్రపత్రిక):** ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు ఉన్నంతలో పట్టణ సుందరీకరణ చేయుటలో భాగంగా నెల్లూరు రోడ్డు బైపాస్ రోడ్డు నుండి మడకలవారిపల్లె వరకు రోడ్డుకి ఇరువైపులా గల కంపచెట్లు మరియు పిచ్చిమొక్కలు తొలగించాలని లిమునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డిలి ప్రజారోగ్య సిబ్బందినీ అదేశించారు.తక్షణమే చర్యలు చేపట్టి జెసిబి తో కంపచెట్ల తొలగింపు కార్యక్రమం మొదలు పెట్టారు విడతలవారిగా ముందుగా అన్నీ మెయిన్ రోడ్డులలో ఈ కార్యక్రమములు చేసిన తర్వాత మిగతా సందురోడ్డులలో కూడా చేయబడును ఖాళీ జాగా యజమానులు వారివారి స్థలములలో ఈ నెలాఖరులోగా క్లీన్ చేయించుకోనవలెనని లేని యెడల మున్సిపాలిటీ వారే క్లీన్ చేయించి అందుకు అయ్యే ఖర్చులకు రెండింతలు స్థలయజమానుల నుండి వసూలు చేస్తామని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు బికావున ప్రజలందరూ పట్టణాభివృద్ధి కి మరియు పట్టణ సుందరీకరణకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేయడమైనదని మునిసిపల్ కమీషనర్ కోరారు.

# ప్రొఫెసర్ సాయిబాబా మృతికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



**కడప అక్టోబర్ 13 (ఆంధ్రపత్రిక):** ప్రొఫెసర్ సాయిబాబ మరణానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని, ఆయనపై కక్షపూరితంగా, మానసికంగా హింసించారని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు ఆదివారం తన కార్యాలయం లో ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరామ య్యతో కలసి నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సాయిబా బా పైఎటువంటి ఆధారాలు లేకుండా 10 సంవత్స రాల పాటు నాగపూర్ జైల్లో పెట్టి ఎంతో క్రూరంగా నిర్బంధించారని, అప్పటికే అనారోగ్యంతో బాధపడు తున్న ఆయనకు ఎటువంటి వైద్య సౌకర్యాలు కల్పించకుండా మానసికంగా హింసించారని ఆరోపించారు తన తల్లి చనిపోయిన ప్పటికీ మానవత్వం లేకుండా వ్యవహరించారని ధ్వజమెత్తారు సాయిబాబా ను ఆర్ఎస్ఎస్ కనుసనల్లో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం హింసించి రాక్షస ఆనందం పడుతోందని మండిప డ్డారు బిజెపికి కాలం చెల్లే రోజులు దగ్గరపడ్డాయని నిన్న జరిగిన ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్ట పోయిన చందంగా అక్రమార్గంలో అధికారాన్ని చేజిక్కించుకున్న ఈ కూటమి ప్రభుత్వం ఎంతో కాలం మనుగడ సాగించలేదని చెప్పారు మనుషులను మానసికంగా చంపి రాక్షస ఆనందం పడుతున్న బిజెపి కూటమి ప్రభుత్వం కూలిపోయే రోజు దగ్గరలోనే ఉందన్నారు.

# జిల్లాలో స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పోస్టుల కోసం సంప్రదించండి

## – డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్.ఇనాయతుల్లా



**హిందూపురం, అక్టోబర్ 13 (ఆంధ్ర పత్రిక) :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ భారత దేశ ప్రజలకు వందేళ్లకు పైగా సేవలందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందనీ భారతదేశంలో వివిధ మతాలు, భాషలు,ప్రాంతాలు సమన్వయం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వమే ధ్యేయంగా పరపాలిస్తున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వైపు దేశ ప్రజలంతా అడుగులు వేస్తున్న శుభవేళ మన జిల్లాను, మన నియోజక వర్గాన్ని మనమే పటిష్టం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీలో శ్రీ సత్య సాయి జిల్లాలో వున్న వివిధ రకాల పదవులు పొందేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు గొప్ప అవకాశం కల్పిస్తున్న తరుణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశానుసారం శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా విజ్ఞప్తి మేరకు శ్రీసత్య సాయి జిల్లాలో గల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియచేయడం జరిగింది. మీ మీ నియోజక వర్గం ఇంచార్జీలు, మండలాల ఇంచార్జిలుగా పదవులు పొందేందుకు సదవకాశం కల్పిస్తుందని అయన తెలిపారు.అదేవిధంగా నామినేటెడ్ పదవుల కోసం ఆశావాహులు హిందూపురం పట్టణంలో వున్న శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లాను స్వయంగా సంప్రదించాలని కోరారు.

# ఎమ్మెల్యే చే శ్రీసత్యసాయి గోకుల్ డెంటల్ డిజిటల్ క్లినిక్ ప్రారంభం



**కడప అక్టోబర్ 13 (ఆంధ్రప్రత్రిక):** నగరంలోని గోకుల్ కాంప్లెక్స్ నందు శ్రీ సత్య సాయి గోకుల్ డెంటల్ సూపర్ స్పెషాలిటడిజిటల్ క్లినిక్ ప్రారంభమైంది ఆదివారం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి,కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచారు.అనంతరం వారు మాట్లా డుతూ గత 40 సంవత్సరాలుగా డాక్టర్ సందా సూర్య ప్రకాష్ ఆధునిక దంత వైద్య సేవలను జిల్లా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు.మళ్ళీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శ్రీ సత్య సాయి గోకుల్ డెంటల్ సూపర్ స్పెషాలిటీ డిజిటల్ క్లినిక్ ను పునః ప్రారంభించడం సంతోషకరమన్నారు జిల్లా ప్రజలు ఆధునిక దంత వైద్య చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గోకుల్ డెంటల్ క్లినిక్ ఛైర్మన్ డా.సందా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తమ హాస్పిటల్లో ఎండో డాంటీ,ఆర్థోడాంటీ,ప్రోస్టోడాంటీ,పెరియోడాంటీ, రూట్ కెనాల్ ట్రీట్మెంట్, డెంటల్ ఇంప్లాంట్స్ తదితర అన్ని వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత,ఫీ రీయింబర్స్మెంట్ సదుపాయాలు ఉన్నాయని వివరించారు.అంతేకాకుండా ఆధునికమైన డెంటల్ స్కానింగ్, డిజిటల్ ఎక్స్ రే సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు సందా మహాలక్ష్మీ,సందా ఉపజ్ఞ,మామిళ్ళ హరీష్, సందా ఆకాష్, కావ్య, సాయిదేవ స్మిత, నాజిముద్దీన్, సాయి ప్రసాద్,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి పల్లె పండుగ ప్రగతి వారోత్సవాలు

## జనసేన పార్టీ నేత డా..దాసరి రవిశంకర్



**కడప అక్టోబర్ 13 (ఆంధ్రపత్రిక) :** నేడు 14వ తేదీ సోమవారం నుండి 20వ తేదీ వరకు "పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు" జరగ నున్నాయని పులివెందుల నియోజక వర్గం జనసేన పార్టీ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఇందులో 4,500 కోట్ల నిధులతో చేపట్టబోతున్న 30 వేల పనులు ఉన్నాయని .8 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని, 3000 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం,500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్ల నిర్మాణం,25 వేల గోకులాలు, పదివేల ఎకరాల్లో నీటి సంరక్షక ట్రెంచులు మొదలగు పనులు చేపట్టనున్నారని తెలిపారు. సోమవారం కృష్ణా జిల్లా,పెనమలూరు నియోజకవర్గం కంకిపాడులో నిర్వహించే పల్లె పండుగ వారోత్సవాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా జనసేనపార్టీ నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని సభలను విజయవంతం చేయాలని డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు.

## దాన ధర్మాలు చేయండి దైవ అనుగ్రహం పొందండి

# నిరుపేదలను ఆదుకోండి

**సిద్ధవటం అక్టోబర్ 13 (ఆంధ్రపత్రిక) :** ఒంటిమిట్ట గ్రామ శివారులో ఉన్న నూరుల్లా ఇస్లాం టెస్ట్ నందు ఆ సంస్థ అధినేత అబ్దుల్ సుహాన్ నిరుపేద లకు,వికలాంగులకు, మౌజనులకు నేడు ఇస్లాం ట్రస్ట్ నందు ఆర్థికంగా వారికి పింఛన్లు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధనవంతులు దానధర్మాలు చేసి దైవ అనుగ్రహం పొందాలని నిరుపేదలను ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి అండగా నిలబడి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు అలాగే పురాతనమైన ఆయుర్వేద ఔషధాల మందులు వాడినచో సర్వరోగ వ్యాధులు నయమవుతాయని తెలియజేశారు వికలాంగులు వయోవృద్ధులు, అంగవైకల్యం గల చిన్నారులు ఎవరైనా కూడా నిరుపేద కుటుంబాలు కలిగిన వారు ప్రభుత్వం నుండి పింఛను తీసుకోకుండా ఉన్న కుటుంబాలకు వారికి మా సంస్థ తరఫున ఆర్థికంగా నిలబడతామని ఇలాంటి నిరుపేద కుటుంబాలకు ధనవంతుడు విద్యావంతులు మేధావులు ఆర్థికంగా వారికి ఆదుకోవాలని ప్రతి ఒక్కరికి సకల దేవతల అనుగ్రహం ఉంటుందని ఆయన తెలియజేశారు

# చవ్వా వేదామణి నేత్రదానం

## ఆదివారం తెల్లవారు జామున మృతి

**పులివెందుల అక్టోబర్ 13 (ఆంధ్రపత్రిక) :** పులివెందుల మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ ప్రమీలమ్మ తల్లి చవ్వా వేదామణి (86 సంవత్సరాలు) ఆదివారం తెల్లవారు జామున మరణించడంతో ఆమె కుమారులు విజయశేఖర్ రెడ్డి, కోడలు సునీత, సులోచన, కుమార్తె ప్రమీలమ్మ, అల్లుడు వైయస్ మనోహర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి , నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి స్వగృహం వెళ్లి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుగుణమ్మ సమక్షంలో పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణమ్మ మాట్లాడుతూ అంధత్వం తో ఈ ప్రపంచాన్ని చూడలేని అంధులకు చూపు ఇవ్వాలి అంటే నేత్రదానం తో మాత్రమే సాధ్యం అని, మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానంతో అంధుల జీవితాల్లో వెలుగు ప్రసాదించే ఈ పుణ్యకార్యంతో పాటు మనిషి మరణం తరువాత కూడా జీవించే అవకాశం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప అవకాశంగా భావించి, నేత్రదాన కార్యక్రమం ప్రతి కుటుంబం ఒక సంప్రదా యంగా అలవరచుకుని, అంధరహిత సమాజం కోసం ప్రోత్సాహించాలన్నారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వెంటనే 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యుల కు పుర ప్రముఖులు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# టీడిపి కార్యాలయంపై దాడి కేసు..

(మొదటిపేజీ తరువాయి)

సీఐడీకి అప్ప గించింది. ఈ రెండు కేసులను మంగళగిరి, తాడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసు విచారణ జరుగుతుంది.ఈ కేసులను సీఐడీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2021 అక్టోబర్ 19న టీడీపీ కార్యాలయంపై వైఎస్ఆర్ సీపీ కార్యాలయంపై దాడికి దిగాయి. వైఎస్ఆర్‌సీపీ నాయకులు దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి అనుచరులు దాడి చేశారని అప్పట్లో టీడీపీ కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబు నివాసంపై మాజీ మంత్రి జోగి రమేష్, మాజీ ఎంపీ నందిగం సురేశ్ తదితరులు తమ అనుచరులతో దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో జోగి రమేష్‌ను పోలీసులు విచారిస్తున్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను అక్టోర్ 14న పోలీసులు సీఐడీకి అప్పగించనున్నారు.

# ఎపిలో నేటి నుంచి పల్లె పండగ

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధికి పెద్దపీట వేసేలా అధికారులు ప్రణాళికలు వేస్తున్నారు.సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగే పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా కృష్ణా జిల్లా కంకిపాడులోని ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొంటారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 4,500 కోట్ల నిధులతో 30,000 పనులను చేపట్టనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పనులలో 3,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, 500 కిలోమీటర్ల తారు రోడ్లు, వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. గ్రామాల అభివృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా.. గ్రామ ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత మెరుగుపరిచేందుకు ఈ పల్లె పండుగ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ వారోత్సవాలు బలమైన గ్రామీణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రూపకల్పనకు పునాది వేస్తుందని భావిస్తున్నారు. గ్రామీణ స్థాయిలో వ్యవసాయ, నీటి, రవాణా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని చెబుతున్నారు. ఇందులో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా గ్రామాల్లో ఆర్థిక చలనం వలస కలిగే ప్రయోజనాలను విస్తృత ప్రచారం చేసినట్లవుతుందని అంచనా వేస్తున్నారు.

# ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి,అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 17 నుంచి అన్ని జిల్లాల్లో అధికారికంగా వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నది.అనంతపురంలో రాష్ట్రస్థాయిలో వాల్మీకి జయంతి వేడుకలను జరపనున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్.. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఇప్పుడు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించారు.కాగా 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన మరో హామీని ప్రభుత్వం నెరవేర్చిందని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వ హించాలని బోయ, వాల్మీకి ప్రజలు పాదయాత్ర సందర్భంగా విజ్ఞప్తి చేశారని ఆయన గుర్తుచేశారు. ఆ సందర్భంగా వారికి తాను హామీ ఇచ్చానని, ఆ హామీని ఇప్పుడు తమ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. ఈ నెల 17న అన్ని జిల్లాల్లో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిం చాలని తాజాగా ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు.అనంతపురంలో రాష్ట్రస్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బీసీల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా తమ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు.

# ఎపిలో మద్యం షాపుల లాటరీకి వేళాయే..

(మొదటిపేజీ తరువాయి)

పునఃపరిశీలించాలని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. ఎన్టీఆర్ జిల్లాల్లోని 113 దుకాణాలకు అత్యధికంగా 5,764 దరఖాస్తులు వచ్చాయి.సోమవారం జిల్లాల వారీగా ఎక్సైజ్ శాఖ లాటరీ పద్ధతిలో దుకాణాల కేటాయింపు ప్రక్రియ చేపట్టనుంది. దీంతో దరఖాస్తు దారుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈనెల 15న ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలను అప్పగించనుంది. 16వ తేదీ నుంచి రాష్ట్రంలో నూతన మద్యం విధానం అమల్లోకి రానుంది. దేశంలో తయారైన విదేశీ మద్యం బాటిళ్ల ఎమ్మార్పీ ధరను చిల్లర లేకుండా సర్దుబాటు చేసేలా అదనపు ప్రివిలేజ్ ఫీజును విధించనుంది. క్వార్టర్ బాటిల్‌ను 99 రూపాయలకే విక్రయించేలా సవరణ చేసింది.

# విప్లవాత్మక మార్పులు రావాలి

(మొదటిపేజీ తరువాయి)

గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌ను తీసుకువచ్చామని పేర్కొన్నారు.దీని ద్వారా దేశం అన్ని మౌలిక రంగాల్లో మరింత వేగంగా, సమర్థవంతంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. వివిధ ఆర్థిక ప్రణాళికలకు బహుళ-మోడల్ కనెక్టివిటీ మౌలిక సదుపాయాలను అందించడం కోసం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌ను 2021, అక్టోబర్ 13న అమల్లోకి తీసుకువచ్చారు. దీనిని ప్రారంభించి మూడేళ్లు అయిన సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ గతిశక్తి దేశంలోని రైల్వే, రోడ్లు, ఓడరేవులు, జలమార్గాలు, విమానాశ్రయాలు, లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వాటి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నా. వికసిత్ భారత్ లక్ష్యాన్ని మరింత వేగంగా చేరుకునేందుకు గతిశక్తి ఉపయోగపడుతుందన్నారు. మరిన్ని నూతన ఆవిష్కరణలను సైతం ప్రోత్సహిస్తోందని తెలిపారు.

# ఆ హత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాబా సిద్ధిఖీ శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. బాంద్రాలోని తన కుమారుడి కార్యాలయంలో ఉండగా గుర్తు తెలియని ముగ్గురు దుండగులు ఆయనపై కాల్పులు జరిపి పారిపోయారు. అప్రమత్తమైన ఆయన భద్రతా సిబ్బంది, కుటుంబ సభ్యులు హుటాహుటిన ముంబైలోని లీలావతి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సిద్ధిఖీ కన్నుమూశారు. అయితే కాల్పులకు పాల్పడ్డ వారిలో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు.కాగా, సిద్ధిఖీ 1999, 2004, 2009 ఎన్నికల్లో బాంద్రా వెస్ట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004, 2009లో రాష్ట్ర మంత్రివర్గంలో ఆయనకు చోటు లభించింది. ప్రజా సేవ చేయడంతోపాటు గ్రాండ్‌గా పార్టీలు నిర్వహిస్తారనే పేరు సిద్ధిఖీకి ఉంది. 2013లో సిద్ధిఖీ నిర్వహించిన ఇఫ్తార్ విందులో బాలీవుడ్ స్టార్స్ షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు. అప్పట్లో వారి మధ్య విబేధాలు ఉండేవట. ఈ పార్టీలోనే సిద్ధిఖీ ఆ ఇద్దరు స్టార్స్‌ను దగ్గరకు చేర్చి గొడవలకు ఫుల్‌స్టాప్ పెట్టించారట.

# షిండే ప్రభుత్వంపై శరద్ పవార్ ధ్వజం

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టమైన, ప్రత్యేక నిధులను రూపొందించగలిగితే తమ పార్టీ వ్యతిరేకించదని అన్నారు.మహిళల భద్రత, రైతుల ఆందోళన, ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిపోవడం వంటి అంశాలపై మహారాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఎన్‌సిపిలోని పవార్ వర్గం, శివసేనలోని ఉద్ధవ్ థాకరే వర్గం, కాంగ్రెస్‌లతో కూడిన ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడీ (ఎంవిఏ) శ్వేతపత్రం విడుదల చేసింది. ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బెహన్ పథకం ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ పథకానికి నిధులు సమకూర్చడానికి అవసరమైన ఆర్థిక వనరులు రాష్ట్ర ప్రభుత్వానికి లేవని ప్రతిపక్షం పేర్కొంది. మరి కొన్ని రోజుల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# మాజీ ఎమ్మెల్యే రాపాక సంచలనం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. ఈ విషయా న్ని ఆ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన తెలిపారు.రెండు మూడు రోజుల్లో తన అనుచరులతో కలిసి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానని ఆయన ఆదివారం చెప్పారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మకిలిపురంలో జరిగిన జనసేన సమావేశంలో ఆయన పాల్గొనడం చర్చకు దారి తీసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో రాజోలు నుంచి ఆయన జనసేన నుంచి పోటీ చేసి గెలిచారు. కానీ, కొంతకాలానికే ఆయన వైఎస్ఆర్‌సీపీకి మద్దతు పలికారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ టికెట్ ఆయనకు దక్కలేదు. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుకు వైఎస్ఆర్ సీపీ టికెట్ ఇచ్చింది. అమలాపురం ఎంపీ స్థానం నుంచి ఆయన పోటీ చేసి ఓడిపోయారు. అప్పటి నుంచి ఆయన పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నారు.

# ఇదో నూతన అధ్యయనం

**అమరావతి,అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** అంకురాలతో సాంకేతికతను ఏకీకృతం చేసి వరద బాధితులకు సహాయం చేసినట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. స్టార్టప్ ఆంధ్ర నినాదమే కాదు.. పరిపాలన విధానాన్ని మార్చే ప్రక్రియ అని తెలిపారు. "ఇటీవల వచ్చిన వరద విపత్తును ఎదుర్కోవడంలో అంకుర సంస్థలు ఎంతో ఉపయోగపడ్డాయి. ఇదో నూతన అధ్యయనం. ఆయా సంస్థల సహాయంతో త్వరితగతిన బాధితుల గణన, పరిహారం బదిలీకి వీలు కలిగింది" లోకేశ్ పేర్కొన్నారు.

# పట్టాలు తప్పిన లోకల్ ట్రైన్

**ముంబై,అక్టోబరు 13 :** ముంబై లోకల్ ట్రైన్‌కు చెందిన రెండు బోగీలు ఆదివారం పట్టాలు తప్పాయి. దీంతో పశ్చిమ రైల్వే డివిజన్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.ముంబై సెంట్రల్ నుంచి కార్ షెడ్‌లోకి వెళ్తుండగా రెండు కోచ్‌లు పట్టాలు తప్పినట్టు అధికారులు తెలిపారు.అయితే, ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదని వెస్ట్రన్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి వినీత్ అభిషేక్ తెలిపారు.

# జూడాలకు మద్దతుగా..ఐఎంఏ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,అక్టోబరు 13 :** పశ్చిమ బెంగాల్‌లోని ఆర్జీ కర్ హాస్పిటల్ జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన దేశంలో సంచలనం రేపింది. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఇండియన్ మెడికల్ అసోషియేషన్(ఐఎంఏ) అక్టోబర్ 15వ తేదీన 24 గంటల దేశవ్యాప్త నిరాహారదీక్షను చేపట్టనున్నట్లు ఆదివారం ప్రకటించింది. మరోవైపు.. జూనియర్ డాక్టర్లు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తొమ్మిదో రోజుకు చేరుకోగా.. ఇప్పటి వరకు ముగ్గురు డాక్టర్లు ఆసుపత్రి పాల య్యారు. ఐఎంఏ జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్(జేడీఎన్), మెడికల్ స్టూడెంట్స్ నెట్‌వర్క్(ఎంఎస్ఎన్) నేతృత్వంలో ఈ దేశవ్యాప్తంగా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిరహార దీక్ష చేపట్టనున్నట్లు ఐఎంఏ పేర్కొంది."తమ న్యాయమైన డిమాండ్ల కోసం కోల్‌కతా జూనియర్ డాక్టర్లు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. తొమ్మిదో రోజు నిరాహార దీక్ష కొనసాగుతోంది. ఇప్పటికే ముగ్గురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఉద్యమానికి ప్రజల మద్దతు లభిస్తోంది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ డాక్టర్ల డిమాండ్లను అంగీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని ఐఎంఏ తెలిపింది.ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు ఆర్‌వీ అశోకన్ నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ డాక్టర్లు కలిశారని పేర్కొంది. వాళ్లు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇచ్చినట్లు తెలిపింది. ఐఎంఏ బెంగాల్ యూనిట్.. నిరాహార దీక్షలు చేపట్టిన జూనియర్ డాక్టర్ల సంఘాలకు సంఘీభావం ప్రకటించింది. దేశంలోని అన్ని ఆఫీస్




బేరర్లు, రెసిడెంట్ డాక్టర్లు కూడా నిరాహార దీక్షలో పాల్గొనాలని ఐఎంఏ కోరింది. ఇక.. నిరాహారదీక్ష/నిరసన వేదిక.. మెడికల్ కాలేజీ లేదా క్యాంపస్‌ల సమీపంలో ఆదర్శంగా ఉండాలని పేర్కొంది. మరోవైపు.. పశ్చిమ బెంగాల్‌లోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలోని పనిచేసే డాక్టర్లు.. తాము అక్టోబర్ 14 నుంచి 48 గంటల పాటు పాక్షికంగా విధులు నిర్వహిస్తామని ప్రకటించారు.

# గౌరీ లంకేశ్ హత్య కేసులో నిందితులకు బెయిల్..



**ఢిల్లీ,అక్టోబరు 13 :** సీనియర్ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులు బెయిల్‌పై విడుదల కావడంతో వారిద్దరికీ కర్ణాటకలోని పలు హిందూ సంఘాలు ఘనస్వాగతం పలికాయి.గౌరీ లంకేశ్‌ను 2017 సెప్టెంబరు 5న బెంగళూరులో తుపాకితో కాల్చి హత్య చేసిన ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ఈ కేసులో ఆరు సంవత్సరాలు జైలు జీవితం గడిపిన పరశురాం వాఘ్‌మోర్‌తో పాటు మనోహర్ యాదవ్‌కు బెంగళూరు సెషన్స్ కోర్టు అక్టోబర్ 9న బెయిల్ మంజూరు చేసింది. దీంతో అక్టోబర్ 11న పరప్పన అగ్రహార జైలు నుంచి వారు విడుదలయ్యారు.అక్కడి నుంచి విజయపురలోని స్వగ్రామానికి తిరిగి వచ్చిన వారిద్దరికీ స్థానిక హిందూ సంఘాల నేతలు పూలమాలలు వేసి, కాషాయ శాలువాలతో సత్కరించారు. వారిద్దరినీ ఛత్రపతి శివాజీ విగ్రహం వద్దకు తీసుకెళ్లి, పూలమాల వేశారు.ఆ తర్వాత కాళికామాత ఆలయాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక హిందూ నాయకుడు ఒకరు మాట్లాడుతూ.. ఇవాళ విజయదశమి అని, తమకు ముఖ్యమైన రోజని తెలిపారు. గౌరీ లంకేశ్ హత్యకు సంబంధించిన ఆరోపణలపై ఆరేళ్లుగా పరశురామ్ వాఘ్మోర్, మనోహర్ యాదవ్ జైల్లో ఉన్నారని చెప్పారు. వారికి ఇప్పుడు స్వాగతం పలికామని అన్నారు. అసలు ఆ కేసులో నేరస్థులు ఎవరో ఇంకా గుర్తించలేదని చెప్పారు.కాగా, సీనియర్ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య కేసులో వాఘ్‌మోర్, యాదవ్‌తో పాటు అమోల్ కాలే, రాజేశ్ డి బంగేరా, వాసుదేవ్ సూర్యవంశీ, రుషికేష్ దేవదేకర్, గణేశ్ మిస్కిన్, అమిత్ రామచంద్ర బద్దీకి కూడా అక్టోబర్ 9న బెయిల్ మంజూరైంది.

# హైదరాబాద్‌కి రిటర్న్ జర్నీ..

## చుక్కలు చూపిస్తున్న ఆర్టీసీ

**హైదరాబాద్,అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక):** దసరా సెలవులు వచ్చినప్పుడు హైదరాబాద్ నుంచి ఊళ్లకు వెళ్లడం ఒక సవాలు. అయిన ప్పటికీ.. సొంతూరికి వెళ్తున్నామనే ఆనందంలో హాయిగా వెళ్లిపోతారు. కానీ తిరిగి హైదరాబాద్‌కి రిటర్న్ జర్నీ ప్రారంభించినప్పుడు మాత్రం సమస్యలు మామూలుగా ఉండవు.రోడ్లపై ట్రాఫిక్ జామ్స్, టోల్ గేట్స్ దగ్గర కిలోమీటర్ల కొద్దీ క్యూలు, బస్టాండ్లలో బస్సుల కొరత, భారీగా పెంచేసే ఛార్జీల మోత.. ఇలా ప్రయాణికుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడూ అదే జరుగుతోంది. అనంతపురం నుంచి హైదరాబాద్‌కి మామూలు రోజుల్లో టికెట్ రూ.800. ఇప్పుడు ప్రైవేట్ బస్సుల్లో రూ.3,000. ఆర్టీసీ బస్సులు సరిపడా లేని పరిస్థితి.విజయవాడ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ బాగా పెరిగింది. ఏపీఎస్ ఆర్టీసీ 3వేల బస్సులు వేసింది. అయినా రద్దీ ఎక్కువగానే ఉంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకి ప్రత్యేక బస్సులు వెళ్తున్నాయి. ఐతే.. వరంగల్ నుంచి సిటీలకు వెళ్లే బస్సులు తగినన్ని లేకపోవడంతో.. ప్రయాణికులు మండిపడుతున్నారు. పైగా ఛార్జీలు భారీగా పెంచేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ.270ల టికెట్‌కి ఇప్పుడు రూ.320 తీసుకుంటున్నారని ఫైర్ అవుతున్నారు. అటు హన్మకొండ బస్టాండ్ దగ్గర కూడా భారీ సంఖ్యలో ప్రయాణికులు బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు.మరోవైపు విజయవాడ - హైదరాబాద్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్స్ అవుతున్నాయి. వరంగల్ - హైదరాబాద్ హైవేపై కూడా భారీగా వాహనాలు ఉన్నాయి. గూడూరు టోల్ గేట్ దగ్గర భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# స్టార్‌షిప్ ప్రయోగం విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

చేరుకుంది. లాంచ్‌ప్యాడ్ వద్దకే అది తిరిగి చేరుకోవడం విశేషం. మరోవైపు.. స్పేస్‌క్రాఫ్ట్ తన ప్రయాణాన్ని కొనసాగించి, హిందూ మహాసముద్రంలో విజయవంతంగా దిగింది.71 మీటర్ల పొడవైన భారీ బూస్టర్.. నింగికెగిసిన కొద్దిసేపటికి తిరిగి లాంచ్‌ప్యాడ్ వద్దకు చేరుకోగా, అక్కడున్న చాప్‌స్టిక్‌లు దాన్ని ఒడిసిపట్టాయి. ఇదో ఇంజినీరింగ్ అద్భుతమని నిపుణులు కొనియాడారు. దీనికి సంబంధించిన వీడియోను ఎలాన్ మస్క్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. మరోవైపు.. స్పేస్‌క్రాఫ్ట్ నిర్దేశిత ప్రదేశంలో కచ్చితత్వంతో ల్యాండ్ అయినట్లు మస్క్ తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా తమ రెండు లక్ష్యాలూ నెరవేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో స్పేస్‌ఎక్స్ కంట్రోల్ రూంలో సందడి వాతావరణం నెలకొంది. స్టార్‌షిప్ రాకెట్ పొడవు ఏకంగా 121 మీటర్లు . రెండు దశల (బూస్టర్, స్పేస్‌క్రాఫ్ట్)తో ప్రపంచంలోనే అతిపెద్ద రాకెట్‌గా పేరుపొందిన దీన్ని.. చందమామ, అంగారకుడిపై యాత్రలకు వీలుగా 'స్పేస్‌ఎక్స్' రూపొం దించింది. ఫ్లోరిడా లేదా కాలిఫోర్నియా నుంచి భూకక్ష్యలోకి ఉపగ్రహాలను చేరవేసే, ఐఎస్ఎస్‌కు సిబ్బందిని తరలించే 'ఫాల్కన్-9' రాకెట్ల మొదటి దశ బూస్టర్‌లు కూడా భూమిపైకి చేరుకుంటాయి. కానీ, అవి సముద్రంలో తేలియాడే ప్లాట్‌ఫాంలపై, లాంచ్ ప్యాడ్‌లకు దూరంగా ఉన్న కాంక్రీట్ స్లాబ్‌లపై దిగుతాయి.

# శబరిమల యాత్రికులకు షాకింగ్ న్యూస్

(మొదటిపేజీ తరువాయి)

అయ్యప్ప ఆలయానికి వచ్చే భక్తులెవరూ 'దర్శనం' కోల్పోరని హామీ ఇచ్చారు. వర్చువల్ క్యూ సిస్టమ్‌లో, యాత్రికులు శబరిమల ఆలయ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ దర్శన టిక్కెట్లు, ప్రసాదాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. స్పాట్ బుకింగ్‌లో యాత్రికులు తమ దర్శనం కోసం స్లాట్‌లను దేవస్వోమ్ బోర్డు గుర్తించిన నిర్దేశిత కేంద్రాలలో బుక్ చేసుకోవచ్చు.భారతీయ జనతా పార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ కూడా వర్చువల్ క్యూ బుకింగ్‌తో పాటు స్పాట్ బుకింగ్‌ను కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతోంది. అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చే భక్తులందరికీ సాంకే తికత గురించి తెలియకపోవచ్చునని, ప్రభుత్వం అయ్యప్పల దర్శనాన్ని అడ్డుకోవడం కరెక్ట్ కాదని అంటున్నారు.శబరిమల ఆలయ బాధ్యతలు చూసుకునే ట్రావెన్ కోర్ దేవస్వం బోర్డు (టిడిబి) ప్రెసిడెంట్, ఆలయానికి వచ్చే యాత్రికులందరికీ అయ్యప్ప స్వామి 'దర్శనం' లభిస్తుందని ఇటీవల హామీ ఇచ్చారని వాసవన్ తెలిపారు. శబరిమల వద్ద స్పాట్ బుకింగ్ అనుమతించకున్నా యాత్రికుల కోసం స్లాట్‌లను బుక్ చేసుకోవడానికి 'ఎడతావలం' (ఆలయానికి వెళ్లే మార్గంలో విశ్రాంతి వేచి ఉండే ప్రదేశాలు) వద్ద అక్షయ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. అన్ని ఆచారాలను అనుసరించి తీర్థయాత్రకు వచ్చిన ప్రతి ఒక్కరికీ దర్శనం లభిస్తుందని వాసవన్ చెప్పారు. భక్తులందరికీ సురక్షితమైన యాత్ర జరిగేలా ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు రోజుకు 80 వేల మంది యాత్రికుల సంఖ్యను నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

# దివ్యాంగుల కోసం ఆర్‌బీఐ..




**ముంబై,అక్టోబరు 13 :** దివ్యాంగులకు (పీడబ్ల్యూడీ) డిజిటల్ చెల్లింపు విధాన్ని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది.డిజిటల్ చెల్లింపులు అన్ని వర్గాలలో బాగా ప్రాచుర్యం పొందుతున్న తరుణంలో బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ పేమెంట్ ప్రొవైడర్లు.. చెల్లింపులను సమీక్షించి, సవరించాలని ఆర్‌బీఐ ఆదేశించింది. పీడబ్ల్యూడీల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిస్టమ్‌లు, పరికరాలు.. పాయింట్ ఆఫ్ సేల మెషీన్‌ల వంటి చెల్లింపు మౌలిక సదుపాయాలు యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి. ఇవన్నీ ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్దేశించిన యాక్సెసిబిలిటీ ప్రమాణాలకు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.చెల్లింపు వ్యవస్థలకు అవసరమైన మార్పులను చేపడుతున్నప్పుడు, భద్రతా అంశాలలో రాజీ పడకుండా చూసుకోవాలని ఆర్‌బీఐ పేర్కొంది. అంతే కాకుండా.. ఆర్‌బీఐ ఈ సర్క్యులర్‌ను జారీ చేసిన ఒక నెలలోపు సమగ్ర నివేదికను సమర్పించాలని పీఎస్‌పీలను ఆదేశించింది. నివేదికలో ఈ మార్పులను అమలు చేయడానికి సమయానుకూల కార్యాచరణ ప్రణాళికను కూడా చేర్చాలి.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

ఈశాన్య గాలులు ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయని, వీటి ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాలతో పాటు మధ్య బంగాళాఖాతంలో వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది. నైరుతి బంగాళాఖాతంలో శనివారం ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, అక్టోబరు 14 నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. మరో 48 గంటల్లో ఇది మరింతగా బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వైపు కదిలే అవకాశం ఉందని, వీటి ప్రభావంతో రాగల 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.



# ఆఫ్రికన్ దేశాల పర్యటనకు రాష్ట్రపతి ముర్ము

(మొదటిపేజీ తరువాయి)

ఆఫ్రికా దేశాలకు వెళ్లడం ఇదే తొలిసారి.అల్జీరియా అధ్యక్షుడు అబ్దెల్‌మాడ్‌జిద్ టెబౌన్ ఆహ్వానం మేరకు అధ్యక్షుడు ముర్ము అక్టోబర్ 13న అల్జీరియాకు చేరుకుంటారు. అక్టోబర్ 15 వరకు ఆమె ఈ ఆఫ్రికన్ దేశంలోనే ఉంటారు. ఈ సమాచారాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఈ పర్యటన భారత్- అల్జీరియా మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. చమురు, గ్యాస్, రక్షణ, అంతరిక్ష సహకారం వంటి వ్యూహాత్మక రంగాల్లో ఇరు దేశాలు మరింత దగ్గరవుతాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ఇరువురు అధ్యక్షుల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరుగుతాయి. కౌన్సిల్ ఆఫ్ నేషన్ (అల్జీరియా పార్లమెంట్ ఎగువ సభ) మరియు నేషనల్ పీపుల్స్ అసెంబ్లీ (దిగువ సభ) అధ్యక్షులతో సహా పలువురు అల్జీరియన్ ప్రముఖులు కూడా ఈ సమావేశానికి హాజరవుతారు. ఇది కాకుండా, అధ్యక్షుడు ముర్ము భారతదేశం-అల్జీరియా మధ్య ఆర్థిక ఫోరమ్, సిడి అబ్దెల్లా సైన్స్ అండ్ టెక్నాలజీ పోల్‌లో ప్రసంగిస్తారు. జార్డిన్ డి'ఎస్సే హమ్మా గార్డెన్స్‌లోని ఇండియా కార్నర్‌ను కూడా ఆమె ప్రారంభిస్తారు. దీని తరువాత.. భారత రాష్ట్రపతి అక్టోబర్ 16న ఈ ఉత్తరఆఫ్రికా దేశం నుంచి పొరుగు దేశం మౌరిటానియాను సందర్శిస్తారు. మౌరిటానియా ప్రస్తుతం ఆఫ్రికన్ యూనియన్ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. మౌరిటానియా చేరుకున్న తర్వాత, ప్రెసిడెంట్ ముర్ము కౌంటర్ మొహమ్మద్ ఔల్డ్ చీక్ అల్ ఘజౌనీతో మాట్లాడతారు. మౌరిటానియా ప్రధాన మంత్రి మొఖ్తర్ ఔల్ దజయ్ మరియు విదేశాంగ మంత్రి మహమ్మద్ సలీం ఔల్ మర్జౌక్‌ను కలవనున్నారు. రాష్ట్రపతి భారతీయ కమ్యూనిటీకి చెందిన వారితో కూడా సంభాషిస్తారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం, అధ్యక్షురాలి ఈ పర్యటన భారతదేశం-మౌరిటానియా ద్వైపాక్షిక సంబ ంధాలను మరింత బలోపేతం చేస్తుంది.దీని తర్వాత, మలావి అధ్యక్షుడు డాక్టర్ లాజరస్ మెక్‌కార్తీ చక్వేరా ఆహ్వానం మేరకు అధ్యక్షుడు ముర్ము అక్టోబర్ 17-19 మధ్య మౌరిటానియా నుంచి తూర్పు ఆఫ్రికా దేశానికి చేరుకుంటారు. అధ్యక్షుడు ముర్ము మలావి అగ్రనేతలతో సమావేశాలు నిర్వహించనున్నారు. దీని తర్వాత ఆమె దేశంలోని వ్యాపార, పరిశ్రమల ప్రముఖులు మరియు భారతీయ ప్రవాసులతో సంభాషిస్తారు.





# ఎరుపెక్కిన ఇంద్రకీలాద్రి

- ప్రభంజనంలా భవానిలా రాక...
- ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్
- డాక్టర్ జి. సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్వి రాజశేఖర్ బాబు నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ

**విజయవాడ, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక) :** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు రోజు ప్రారంభమైన భవానీ మాలధారుల ప్రభంజనం ఇంకా కొనసాగుతోంది. లక్షల సంఖ్యలో భవానీలు జై భవాని..... జై జై భవానీ.......నామ స్మరణతో ఇంద్రకీలాద్రి వైపు అడుగులేస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో సమానంగా భవానిమాల దీక్షధారుల సంఖ్య ఉండటంతో వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇంద్రకీలాద్రి దిగువన ఉన్న మోడల్ గెస్ట్ హౌస్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నగరంలోని అనేక ప్రాంతాలలో భవానిల రాక సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆంక్షలు విధించారు. వన్ టౌన్ లోబ్రిడ్జి నుంచి ఇంద్రకీలాద్రి వరకు భవానిల రాకతో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి.



ఇటువంటి సందర్భాలలో వాహనాల రాకపోకలను నియంత్రించడంపై దృష్టిపెట్టారు. ముఖ్యంగా వినాయకుని గుడి సమీపం నుంచి ప్రారంభమయ్యే క్యూలైన్ల ద్వారా భక్తులు కొండపైకి చేరుకునే క్రమంలో వారికి అవసరమైన మంచినీరు, వేడి పాలు వంటి అవసరాలను తీర్చేందుకు శరన్నవరాత్రి ఉత్సవాల్లో సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థలు తమ సేవలను కొనసాగిస్తున్నారు. భవానీ మాలధారులకు వేగవంతమైన దర్శన భాగ్యం కోసం అవసరమైన చర్యలను కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచే తీసుకుంటున్నారు. ప్రధానంగా దర్శనం చేసుకున్న భవానీలు తిరిగి వెళ్లే క్రమంలో సైతం సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. కనకదుర్గ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు సైతం భక్తులతో నిండిపోయింది. శనీశ్వర స్వామి దేవాలయం పరిసర ప్రాంతాలు సైతం భవానీ లతో కిక్కిరిసిపోయాయి. వీరికి అవసరమైన సదుపాయాల కల్పనలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి నేతృతంలో పలువురు ఉద్యోగులు నిరంతరం శ్రమిస్తున్నారు. భవాని మాలధారుల రద్దీ తగ్గేవరకు కలెక్టర్, పోలీస్ కమిషనర్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచే తమ బాధ్యతలు నిర్వహించనున్నారు. భవాని మాలధారుల రద్దీ రేపు కూడా కొనసాగనుండటంతో ట్రాఫిక్కు సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు.



## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలస్వామి, వైసీపీ నేత బంకా భాస్కర్ బాబా

## 106వ పుణ్యతిథి మహాసమాధి ఉత్సవం





**గవర్నర్‌పేట, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక) :** లెనిన్ సెంటర్లోని శ్రీషిర్డీ నాగసాయిబాబా, నాగమానసాదేవి మందిరంలో ఆదివారం బాబా 106వ పుణ్యతిథి మహాసమాధి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి బాబాకు అభిషేకాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు ఉత్సవాలకు హాజరై స్వయంగా అభిషేకాలు నిర్వహించారు. పుణ్యతిథి ఉత్సవాన్ని పురస్కరించుకుని బాబా సమాధిని పుష్పాలతో అలంకరించారు. సర్వమతాల సారాంశం మానవ కళ్యాణమే అన్న బాబా బోధనలకు అనుగుణంగా బాబా సమాధిపై భగవద్గీత, ఖురాన్, బైబిల్ గ్రంథాలను ఉంచి ప్రార్థనలు చేశారు. 23వ డివిజన్ కార్పొరేటర్ ఎన్. బాలస్వామి, వైసీపీ 25వ డివిజన్ అధ్యక్షుడు బం కా భాస్కరరావులు ముఖ్య అతిధులుగా హాజరై బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. మందిరం ప్రాంగణంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో వెన్నా ఆంజనేయులు, రమాదేవి దంపతులు, భక్తులు పద్మ, వరలక్ష్మి, ఇందిర, భవానీ పాల్గొన్నారు. జక్కిలంక రాజేశ్వరరావు నేతృత్వంలోని సాయి నామ కీర్తనల బృందం భజన కార్యక్రమం నిర్వహించింది.

## లైన్స్ క్లబ్ ఆఫ్ విజేత సరయు వారి సహాయ కార్యక్రమం




**విజయవాడ, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక) :** లైన్స్ గవర్నర్ గద్దే శేష గిరి చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా, జోన్ చైర్ పర్సన్ బెవర ఇందిర, వారి అమ్మాయి పుట్టినరోజుసందర్భంగా వారి క్లబ్ విజేత సరయు తరపున, మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ దామర్ల శాంతి సహకా రంతో,ఆశాజ్యోతి వికలాంగుల సంక్షేమ సంఘం నందు అక్కడ ఉన్న 65 మంది బాలబాలికలకు భోజనంతో పాటుగా వారికి కావలసిన పచారీ సరుకులు, కొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటుగా క్లబ్ ప్రెసిడెంట్ జయలక్ష్మి,సెక్రటరీ వసుంధర తదితరులు పాల్గొన్నారు.







విజయవాడలో దసరా ఉత్సవాల సందర్భంగా కృష్ణా నదిపై శ్రీ గంగా, పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల తెప్పోత్సవం శనివారంతో ముగిసింది







శనివారం విజయవాడలో దసరా పండుగ ముగింపు సందర్భంగా నృత్యం చేస్తున్న కళాకారులు

# లోక సంరక్షణకు ఆయుధ పూజ



- సమస్త మానవాళి సుభిక్షంగా ఉంచేందుకు అమ్మవారి ఆశీర్వాదం కావాలి
- ప్రజలు జనసైనికులు బహుకరించిన ఆయుధాలకు పూజ చేయడం ఆనందదాయకం
- రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





**కోరుకొండ, అక్టోబరు 13 (ఆంధ్రపత్రిక) :** సమస్త మానవాళి సుఖ సంతోషాలతో జీవించాలని, రాజానగరం నియోజకవర్గ సిరిసంపదలతో సుభిక్షంగా విలసిల్లాలని రాజనగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆకాంక్షించారు. విజయదశమి సందర్భంగా తన నివాసంలో ప్రజలు, జనసైనికులు బహుకరించిన ఆయుధాలకు శనివారం ఆయన ఆయుధ పూజ చేశారు. ఈఆయుధాలన్నీ సమాజాన్ని పట్టిపీడిస్తున్న శత్రుత్వాన్ని అంతం చేసేందుకు పరమశివుడు, జగన్మాత సృష్టించారన్నారు. తన గురువు బహుకరించిన ఆయుధంతో పాటు, ఐదు వర్గాల ప్రజలు ఇచ్చిన ఆయుధాలకు బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.



Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com